بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly **BADAR**
Qadian

www.akhbarbadrqadian.in

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

సంపుటి 6
సంచిక 47
వార్షిక చందా 575/-రూ॥

**25 నవంబర్, 2021 క్రీ, శ.** **25 నభువ్వత్ 1400 హి, శ.**
**19 రబీఉస్సాని 1443 హి, ఖ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! (ఆమీన్).

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَکُنۡتُ عَلَیۡہِمۡ شَہِیۡدًا مَّا دُمۡتُ فِیۡہِمۡ ۚ فَلَمَّا تَوَفَّیۡتَنِیۡ کُنۡتَ اَنۡتَ الرَّقِیۡبَ عَلَیۡہِمۡ ؕ وَاَنۡتَ عَلٰی کُلِّ شَیۡءٍ شَہِیۡدٌ

అనువాదం: నేను వారిలో ఉన్నంత వరకు వారిని కనిపెట్టుయుంటిని. నీవు నాకు మరణమిచ్చిన తరువాత నీవే వారిని కనిపెట్టుచుండివి. నీవే ప్రతిదానికి సాక్షివి.

(మాయిదాహ్: 118)

నిజానికి చూసినచో పరిస్థితుల పట్ల అవగాహనలేని వ్యక్తి, అన్యులు మాత్రమే తమ సంతృప్తి కొరకు మహత్యములను గూర్చి అడుగు తుంటాడు. కాని వ్యతిరేకభావం లేనివారికి మహత్యపు అవశ్యకత ఎందుకు ఉంటుంది?.

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

### హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు గారి అసాధారణమైన నిజాయితి:-

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ అబూబకర్ సిద్ధీఖ్ రజికు నిజాయితి పరుడనే బిరుదు నిచ్చారు. వారిలో ఎంతటి మహత్యములు ఉన్నాయో అల్లాహ్ తాలాయే బాగుగా ఎరుగును. మరల ఇలా కూడ తెలిపారు: హజ్రత్ అబూబకర్ రజి ప్రాధాన్యత వారి మనోసంకల్పం వలన సంతరించుకున్నది. వాస్తవానికి కూడ హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు ప్రదర్శించిన నిజాయితికి ఉదాహరణ లభించడం కూడ కష్టతరమే. నిజానికి చూసినచో ఏ కాలంలోనైన ఏవరైన నిజాయితి యొక్క మహత్యమును పొందుటకు ప్రయత్నించినచో వారు తప్పకుండా సాధ్యమైనంత మేరకు హజ్రత్ అబూబకర్ రజి విశిష్టతలను, స్వభావంను తమలో అలవర్చుకొనుటకు ప్రయత్నించవలెను, కృషి చేయవలెను. ఆపై సాధ్యమైనంత మేరకు దుఆలు కూడ చేయవలెను. హజ్రత్ అబూబకర్ రజి నీడ వారిపై పడనంత వరకు , వారి గుణగణాలలో కలిసిపోనంత వరకు ఆ మహత్యములను పొందలేరు.

**అబూబకర్ ఎలాంటి స్వభావాన్ని కల్గియున్నాడు?:-**

అబూబకర్ ఎలాంటి స్వభావాన్ని కల్గి యున్నాడు?. ఈ ఆంశంమును గూర్చి క్లుప్తముగా చర్చించు సమయమిది కాదు. ఎందుకగా దానిని గూర్చి తెలుపడానికి చాలా కాలం పడుతుంది. సంక్షిప్తముగా చెప్పదలచినచో ఇందుకోసం నేను ఒక సంఘటనను తెల్పుచున్నాను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవక్తుత్వ ప్రకటన చేసిన సమయంలో హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్‌హు సిరియాలో ఉన్నారు. అక్కడి నుండి వారు తిరిగి వస్తున్న సమయంలో మార్గమధ్యలో ఒక వ్యక్తి వారిని కలిసాడు. ఈ మధ్య కాలంలో మక్కా జరిగిన విషయాలను గూర్చి తెలుపమని అతనిని అడిగారు. సాధారణముగా మానవుడు ఏ ప్రయాణం నుండైనా తిరిగి వస్తున్నచో అతనికి తన ప్రాంతవాసులు కలిసినప్పుడు పరిస్థితులు ఎలా ఉన్నాయి అని అడిగి తెలుసుకోవడం ఒక ఆనవాయితిగా కొనసాగుతుంది. కావున ఆ వ్యక్తి వారితో క్రొత్త విషయాలంటే మీ మిత్రుడు (ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం) ప్రవక్తుత్వ ప్రకటన చేశాడు అని తెలిపాడు. ఆ విషయాన్ని వారు వినడంతోనే ఇలా అన్నారు ఒకవేళ నా మిత్రుడు ప్రవక్తుత్వ ప్రకటన చేసినచో అతడు నిజాన్నే పలుకుచున్నాడు. వారికి హుజూర్ (స)పట్ల ఎంతటి సదభిప్రాయం ఉన్నదో దీని ద్వారనే తెలుస్తుంది. ఎలాంటి మహత్యపు అవసరమే లేదని భావించారు. నిజానికి చూసినచో పరిస్థితుల పట్ల అవగాహనలేని వ్యక్తి, అన్యులు మాత్రమే తమ సంతృప్తి కొరకు మహత్యములను గూర్చి అడుగు తుంటాడు. కాని వ్యతిరేకభావం లేనివారికి మహత్యపు అవశ్యకత ఎందుకు ఉంటుంది?.

(మల్ఫూజాత్ సంపుటి 1, )

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

(1519) హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. సత్కార్యములలో ఏ సత్కార్యము ఉత్తమమైనది? అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను అడిగి తెలుసుకోగా, అందుకు హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం దైవ సందేశహారులను విశ్వసించడం అని సమాధానం ఇచ్చారు, ఆపై ఏది ఉత్తమమైనది? అని అడుగగా, దైవ మార్గంలో జిహాద్ చేయడం అని సమాధానం ఇచ్చారు. ఆ తరువాత ఏది ఉత్తమమైనది? అని ప్రశ్నించగా, పూర్తి పుణ్య స్వభావంతో, విధేయతతో చేయబడిన హజ్ అని సమాధానం ఇచ్చారు.

(1521). హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ తాలా అన్‌హు ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపారు. ఎవరైతే దైవ ప్రీతిని ఆకాంక్షిస్తూ హజ్ యాత్రను చేస్తారో, అశ్లీల సంభాషణలను వీడుతారో, దైవాదేశాల పట్ల అవిధేయతను ప్రదర్శించకుండా ఉంటారో వారు తన తల్లి కడుపులో నుండి జన్మించిన రోజు ఉన్నంత పవిత్రులుగా మార్చబడుతారు.

(సహి బుఖారి, సంపుటి 3, కితాబుల్ హజ్, ప్రచురణ 2008 ఖాదియాన్).

ఒకవేళ జిన్నాతులు మనుషులు కానిచో వారికి రాత్రి వేళ కలవవలసిన అవసరం ఏమి వచ్చింది. బహిరంగముగా కలిసినచో వారిని ఎవరైన ఏమైన చేసేవారా?.

అల్ జిన్ మరియు అహ్‌ఖాఫ్ అధ్యాయముల ద్వారా జిన్నాతుల ఒక సమూహం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించినట్లుగా తెలుస్తుంది. ఒక బృందం ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలవడానికి వచ్చినట్లు హదీస్‌ల ద్వారా కూడ తెలుస్తుంది. ఈ ఆంశంను గూర్చి సయ్యదినా హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు ఈ విధముగా తెలిపారు:

ఇక చూసినచో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో జిన్నాతులు విశ్వసించాయి. అవి ఏ విధముగా ఉంటాయి? అనే ప్రశ్న ఇక్కడ తలెత్తుంది. కావున ఈ ఆంశంను గూర్చి పవిత్ర ఖుర్ఆన్ పరిశీలించి చూసినచో ఆ వచ్చిన వారు యూదులని అర్థమవుతుంది. ఎందుకనగా వారు మూసా (అ)ను, వారిపై అవతరించిన గ్రంథమును విశ్వసించినట్లు ప్రస్తావించారు. కావున వారు యూదులే అని అర్థమవుతున్నది. అల్లాహ్ తాలా వారిని జిన్నాతులని ఎందుకు పేర్కొన్నాడనగా, వారు అన్య ప్రాంతాలకు చెందినవారు. పైగా వారు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను రహస్యముగా కలిసారు. మరి కొన్ని హదీస్‌ల ద్వారా వారు నసీబైన్ ప్రాంతాలకు చెందిన వారని కూడ తెలుస్తున్నది. వారు రాత్రివేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలిసారు. (బుఖారి, కితాబుల్ మనాకిబ్, అన్ అన్సార్ వముస్లిం భాగం 1). వారు తిరిగి వెళ్ళినప్పుడు వారి జాతికి మరియు వారి మధ్యల జరిగిన విషయాలను గూర్చి పవిత్ర ఖుర్ఆన్ ప్రస్తావించినది. అరబ్ ప్రజల పట్ల వారికి ఉన్నటు వంటి వ్యతిరేకత వలన వారు గోప్యముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను కలిసారు, ఆ సమయంలో హుజూర్ (స) వారికి పవిత్ర ఖుర్ఆన్ వాఖ్యములను చదివి వినిపించారు. అలా వారు హుజూర్ (స) సత్యవంతులని మనస్ఫూర్తిగా సాక్ష్యానిచ్చారు. ఆపై వారు తమ జాతి ప్రజలలో ప్రచారం కూడ ప్రారంభించారు.

జిన్నాతులు కూడ మానవులే అనే విషయాన్ని నిర్ధారించడానికి ఈ క్రింది ఆధారాలను పేర్కొనడం జరుగుతుంది. మొదటిది: వారు గోప్యముగా కలిసారు. ఒకవేళ వారు మనుషులు కాకుండా జిన్నాతులే అయినచో వారికి రాత్రి వేళ కలవ వలసిన అవసరం ఏమి వచ్చింది. బహిరంగముగా కలిసినచో వారిని ఎవరైన ఏమైన చేసేవారా?. జిన్నాతుల వైభవం రీత్యా వారు ఎవరికి కూడ కనిపించరు కదా?.

(2వ పేజిలో చదువుము)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

## సంపాదకీయం:-

నేటి యుగంలో ఇస్లాం వ్యతిరేకుల తరపున ఇస్లాంను అపనిందకు గురిచేయుటకు సాధారణ ప్రజల హృదయములలో దాని పట్ల ద్వేషము పుట్టించుటకు ఉపయోగించబడుచున్న కుట్రలలో ఒకటి ఇస్లాం శత్రువులు ఇస్లాం స్థాపకులైన సయ్యద్నా ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గురించి ఏదేని పుస్తకము ముద్రించుచున్నారు. అశాంతిని కలిగించు చిత్రములు, చత్రపటములు ప్రచురించుచున్నారు. దీనిపై కొందరు అవివేకులైన, విద్యారహితులైన ముస్లిములు ప్రతిస్పందనగా ప్రదర్శనలు, ర్యాలీలు నిర్వహింతురు. పుస్తక రచయిత, కార్టూన్, చిత్ర పటమును ముద్రించువారిని దూషింతురు, ద్వేషింతురు. కొందరు కఠినత్వములో హద్దులు దాటి కార్టూన్ ముద్రించువారిని హతమార్చుదురు. కొన్ని ముస్లిం ప్రభుత్వములలో "ప్రవక్త అవమానము"నకు హత్యను శిక్షగా నిర్ణయించిరి. ఈ హత్యతో ఇస్లాం వ్యతిరేకులకు ఇస్లాంను అపనిందకు గురిచేయుటకు మరో సాకు లభించును. ఇలా ఇస్లాంను వారు తీవ్ర అపనిందకు గురిచేయుదురు. ఇస్లాం, ఇస్లాం స్థాపికులకు వ్యతిరేకంగా ద్వేషము కలిగించుటకు ఎలాంటి అవకాశమును వీడరు.

ఇటువంటి సంఘటనలు గతములో కూడ సంభవించినవి. కాని అప్పుడు వాటి వ్యాప్తి చాలా పరిమితమై యుండెను. కాని నేడు ప్రచార సాధనాలు ఇటువంటి సంఘటనలను ఎంత వ్యాపింపజేయుననగా సాధరణ ప్రజలు ఇస్లాంను ఒక క్రూర ధర్మముగా భావింతురు. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను అవహేళనకు గురిచేసినవారు ప్రతి కాలములో యున్నరను విషయము అందరికి తెలిసినదే. తుదకు సయ్యద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర కాలంలో కూడ యుండిరి. కాని గమనించదగ్గ, అర్థము చేసుకోవలసిన విషయమేమగనా ఇటువంటి ప్రవక్త అవమానితులతో స్వయముగా సయ్యద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం స్వంత వ్యవహారము ఎట్లుండెను. ఇటువంటి సున్నితమైన, మనోభావాల సమస్యలో ముస్లిములు రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ఆదర్శమునే పాటించవలెను. ఎందుకనగా ఇందులోనే ఇస్లాం బోధనల, ప్రవర్తనల విజయము గలదు.

ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మహా గొప్ప స్వభావముపై నున్నారని మొదటి సూక్తిలో తెలుపబడెను. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి సున్నితమైన సందర్భమున గొప్ప ప్రవర్తనలను బహిర్గతపరచినట్లు వారి పవిత్ర జీవితము సాక్షిగా యున్నది. పరిస్థితుల ప్రతి సమయమున స్వపక్షం, ప్రతి పక్షం వారు వారి గొప్ప ప్రవర్తనలనే చూచినారు. కొన్ని ఉదాహరణలను ప్రస్తావింతును.

1. విశ్వాసుల తల్లి హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లు తెలిపిరి. సయ్యద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు కొందరు యూదులు వచ్చిరి. వారు "అస్సలాము అలైకుమ్" అనే బదులు "అస్సాము అలైక యా అబల్ఖాసిమి" అనగా (నవూజుబిల్లాహ్) నీపై శాపము పడుగాక! అనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానముగా కేవలం "అలైకుమ్" అనిరి. (అనగా మీరు నాతో అన్నదే మీ పై పడుగాక!) హజ్రత్ ఆయిషా (రజి) ఆ యూదులనుద్దేశించి "అలైకుముస్సాముజ్జామ్మ్" అనగా మీపైనే శాపము పడుగాక! మీరే అవమానపడుదురు గాక! అనిరి. ఆఁహజ్రత్ సల్లల్లాహు అలైహి వలసల్లం హజ్రత్ ఆయిషానుద్దేశించి ఇట్లనిరి. "యా ఆయిషా లా తకూని ఫాహిషతు" అనగా నీవు కఠినముగా సంభాషించకుము. హజ్రత్ ఆయిషా (రజి) ఇట్లనిరి. హుజూర్! యూదులు ఎమన్నారో మీరు వినలేదా! అవును విన్నాను, కాని నేనమన్నానో నీవు వినలేదా? "ఖుల్తు అలైకుమ్" మీరన్నదే మీపై పడుగాక! అని నేనన్నానని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం హజ్రత్ ఆయిషాతో ఇట్లనిరి. "యా ఆయిషత ! ఇన్నల్లాహ యుహిబ్బుర్రిఫ్ఫ ఫిల్ అమ్రి కుల్లిహి" అనగా ఓ ఆయిషా! నిశ్చయముగా అల్లాహ్ తఆలా ప్రతి విషయంలో మెత్తదనమును ఇష్టపడును. *(సహీ ముస్లిం-కితాబుస్సలాం)*

(12వ పేజిలో చదువుము)

(1వ పేజి తరువాత) రెండవది: పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తాలా ఈ విధముగా తెల్పుచున్నాడు: లితూమినూ బిల్లాహి వరసూలిహి వ తుఅజ్జిరుహూ వ తువఖ్ఖిరుహూ () ఓ విశ్వాసులారా! మేము ఈ సందేశహరుడిని మీరు వారికి సహాయ సహకారముల అందించి, వారి గౌరవాన్ని ప్రపంచంలో స్థిరపర్చడం కోసం పంపించాము. ఒకవేళ జిన్నాతులు విశ్వసించినచో అవి ఏ విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు సహకరించగలవు. జిన్నాతులు మానవుల తలపై ఎగురుతాయని, రకరకాల పండ్లను తీసుకవచ్చి ఇస్తాయని అంటుంటారు. పైగా అవిశ్వాస జిన్నాతులు హజ్రత్ సులైమాన్ కొరకు కోటలను నిర్మించాయి. వారి కోసం ఎంతటి అధమ పనినైన చేశాయి. కాని ఈ విశ్వాస జిన్నాతులు ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంపై దాడులు, దౌర్జన్యాలు కొనసాగుతున్న కూడ నిమ్మకు నీరెత్తనట్లుగానే ఉండిపోయాయి. ఇవి ఎలా విశ్వాసులైనాయి. చివరికి అబూజహల్ వంటి వారికి కూడ ఎలాంటి శిక్షను విధించలేక పోయాయి. ఈ జిన్నాతులు అకాలంలో కూడ సాధారణ ప్రజలకు పండ్లను తీసుకొని వచ్చాయి. కాని ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించిన తరువాత కూడ ఈ జిన్నాతులు ఖందఖ్ యుద్ధ సమయంలో ముసల్మానులు మరియు హుజూర్ (స) ఆకలి దప్పికలతో అలమటిస్తున్న కూడ వారి కొరకు ఎలాంటి పండ్లను తీసుకరాలేక పోయాయి. అనుచరులు మరియు హుజూర్ (స) తమ కడుపుకు రాళ్ళను కట్టుకున్నారు. అలాంటి పరిస్థితులలోనైన ఈ జిన్నాతులు హుజూర్ (స) మరియు అనుచరుల కోసం జొన్న రొట్టెలనైన తీసుకరాలేక పోయాయి. ఇది విశ్వాసుల లక్షణం కాదు. ఇది అన్నింటిని మించిన కౄరత్వం అనబడుతుంది. కాని పవిత్ర ఖుర్ఆన్ మాత్రం వారు స్వచ్ఛమైన విశ్వాసులని పేర్కొన్నది. దీని ద్వారా తెలియున దేమనగా, జిన్ అధ్యాయములో పేర్కొన్నట్లుగా జిన్నాతులకు ఇతరుల తలలపై ఎగిరి గంతులు వేసే శక్తిగాని, మానవులను ఆధీనపర్చుకొను శక్తిగాని, మానవులను ఇబ్బందికి గురి చేసే శక్తిగాని ఏ మాత్రం లేదు. అంతేగాకా వాటికి ఇతరుల కోసం ఏదైన తీసుకవచ్చి ఇచ్చే శక్తి కూడ లేదు. ఇలాంటి జిన్నాతులను గూర్చిన ఆలోచనలు భ్రమలకు గురయ్యే వారికే వస్తుంటాయి. పవిత్ర ఖుర్ఆన్ ద్వారా ఇలాంటి జిన్నాతులు ఎక్కడ నిరూపించబడలేదు. పవిత్ర ఖుర్ఆన్ పేర్కొన్నటు వంటి జిన్నాతులు నేను పేర్కొన్నట్లుగానే ఉన్నాయి. వారి రకాల దృష్ట్యా చూసినచో రసూలే కరీం సల్లల్లాహు అలైహి వసల్లంను విశ్వసించిన వారు యూదులు మాత్రమే. వారు పవిత్ర ఖుర్ఆన్ సూక్తులను విన్నారు. ఆ తరువాత వారి వారి ఇళ్ళకు తిరిగి వెళ్ళిపోయారు. చివరికి విశ్వసించాలనే నిర్ణయానికి వచ్చారు. ఆపై తమ సందేశాన్ని తమ జాతి ప్రజలకు వినిపించారు. వీరు అరబ్ దేశానికి వేలాది మైళ్ళ దూరంలో నివసించేవారు. ఆ తరువాత రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి సమాచారం వారికి లభించినదో లేదో తెలియదు. అందుకే వారు ఇస్లామీయ యుద్ధాలలో స్వయముగా పాల్గొనలేక పోయారు.

జిన్నాతులు అనగా మానవులే అనడానికి మూడవ ఆధారం ఏమిటనగా:- అల్లాహ్ తాలా సందేశహరులను గూర్చి వ మిన్ అన్ఫుసిహిం మరియు మిన్ హుం అని తెల్పినాడు. అనగా వారు ఏ జాతి కోసం అవతరింప బడుచున్నారో ఆ జాతిలోనే జన్మించబడుతారు. కావున ఈ క్రమంలోనే ఈ విధముగా తెల్పబడింది. వ యౌమ నబ్అసు ఫి కుల్లి ఉమ్మదిన్ షహీదన్ అలైహిం మిన్ అన్ఫుసిహిం వ జీనా బిక షహీదన్ అలా హాఉలాఇ (నహల్:) అనగా ప్రతి జాతికి చెందిన సందేశహరుడు ఆయా జాతులలోనే అవతరించి ప్రళయ దినమున ఆ జాతి వైపు నుండి సాక్షిగా నిలబెట్టబడును. అదే విధముగా ముహమ్మద్ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను ముహమ్మదియ్య సమాజం మరియు ఆ కాలపు ప్రజల కోసం సాక్షిగా నిలబెట్టబడును. ఒకవేళ జిన్నాతులు కూడ వేరొక జాతికి చెందినవైనచో మరి ప్రళయ దినమున వారి వైపు నుండి ఎవరు సాక్షులుగా నిలబడుతారు?. మూసా (అ) జిన్నాతులకు చెందిన వారు కాదు. జిన్నాతులు వారిని విశ్వసించినంత మాత్రమున వారు వాటి వైపునుండి సాక్షిగా నిలబడలేరు. అదే విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ మానవులే. వారు జిన్నాతులకు చెందిన మిన్ అన్ఫుసిహిం పరిధిలోకి రాలేరు. కావున హుజూర్ (స) జిన్నాతుల కోసం సాక్షిగా నిలబడలేరు. మిన్ అన్ఫుసిహం అనగా ప్రవక్తలకు చెందిన వారి పూర్వపు జాతులు అని అర్థం. అదే విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం విషయంలో చూసినచో హుజూర్ (స) తరువాత కాలానికి చెందిన మానవులందరు అని అర్థం. కావున ఒకవేళ జిన్నాతులు మానవులను పోలిన ఉనికి కల్గియున్నయని భావించినచో అవి పుణ్యఫలములను గాని, శిక్షలను గాని పొందలేవని తెలుస్తుంది. (తదుపరి సంచికలో).

# జుమా ప్రసంగము

మదీనాలో ఉన్నటు వంటి ఖైదీలలో ఏ ఒక్కరిని కూడ ప్రాణాలతో వదిలి వేయకూడదని ఇబ్నే ఉమర్ రజి సంకల్పించుకున్నారు. కాని ప్రారంభ కాలపు ముహాజిర్లు వారికి భిన్నముగా నిలబడి వారి అభిప్రాయాన్ని మరియు చర్యలను అడ్డుకోవడానికి ప్రయత్నించారు, పైగా భయపెట్టారు. అయినా కూడ వారు ముహాజిర్లను ఏ మాత్రం లెక్క చేయలేదు.

మరొక కథనము ద్వారా కూడ అనుచరుల ఈ విధానం మనకు అద్దం పడుతుంది. వారు ముస్లిమేతరుడి హత్యకు బదులుగా ముస్లిం హంతకుడిని శిక్షించేవారు. అదే విధముగా ఏ ఆయుధముతోనైన ఒక వ్యక్తి మృతి చెందినచో ఆయుధం గల వ్యక్తిని శిక్షించేవారు. అదే విధముగా హంతకుడిని పట్టుకునేది, అతడిని శిక్షించేది ప్రభుత్వమే అనే విషయం కూడ బహిర్గతమవుతుంది.

"సత్పురుషుల ప్రక్కన సమాధి చేయబడడం కూడ ఒక భాగ్యమే. హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు ను గూర్చి ఈ విధముగా లిఖించారు: మరణ ఘడియలు సమీపిస్తున్న తరుణంలో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధి ప్రక్కన ఉన్నటు వంటి ఖాళీ స్థలంలో సమాధి చేయబడుటకు అనుమతించాలని హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హాకు సందేశాన్ని పంపారు. హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా త్యాగము చేస్తూ ఆ స్థలాన్ని వారికి కేటాయించారు.

ఉమర్ 634వ సం॥లో ఖలీఫాగా బాధ్యతలు చేపట్టి 644వ సం॥ వరకు కోనసాగారు. వారిని ఒక ఫారసీ బానిస మదీనా నగరంలో హతమార్చి అమరుడిని చేశాడు. తీవ్ర ప్రాణాపాయ స్థితిలో ఉన్నటు వంటి ఉమర్ రజి 6గురు సభ్యులు గల ఒక కమిటిని ఏర్పాటు చేశారు. ఆ కమిటి తరువాత ఖలీఫాను ఎన్నుకొంటుందని తెలిపారు. అలా మరోసారి కూడ అధికారయత్నంను తప్పించినట్లైనది. ఆ కమిటి ఉస్మాన్ రజిను మూడవ ఖలీఫాగా ఎన్నుకున్నారు. వారు 644 నుండి 656 వరకు ఖలీఫాగా కొనసాగారు.

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 22 అక్టోబర్ 2021, ( 22 ఇఖా 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ ۔

గత జుమా ప్రసంగంలో హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్‌హు అమరత్వ ప్రస్తావనలో హజ్రత్ ఉబైదుల్లాహ్ బిన్ ఉమర్ రజి మరియు హజ్రత్ ఉస్మాన్ రజిల మధ్య కొంత గొడవ జరిగిన విషయాన్ని ప్రస్తావించాను. పైగా అందుకు తగిన కథనాలనుకూడ వినిపించాను. అదే విధముగా వారు ఇరువురు గొడవ పడినట్లు మరొకథనము కూడగలదు. కాని అది ఎంత వరకు నిజమైనదో అల్లాహ్‌కే తెలుసును. ఈ విషయంలో చాలా విశ్లేషణలను పరిశీలించి చూడగా కొన్ని విషయాలు మన ముందుకు వచ్చాయి. అవి ఈ విధముగా గలవు. ఒక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ ఉబైదుల్లాహ్ బిన్ ఉమర్ రజి హజ్రత్ ఉస్మాన్ రజినుతో తగాదపడినప్పుడు హజ్రత్ ఉస్మాన్ రజి ఇంకా ఖలీఫాగా ఎన్నుకోబడలేదు. మదీనాలో ఉన్నటు వంటి ఏ ఖైదీలను కూడ ప్రాణాలతో వదిలి వేయకూడదని సంకల్పించుకున్నారు. కాని ప్రారంభ కాలపు ముహాజిర్లు వారికి భిన్నముగా నిలబడి వారి అభిప్రాయాన్ని మరియు చర్యలను అడ్డుకోవడానికి ప్రయత్నించారు. పైగా భయపెట్టారు. అయినా కూడ వారు ముహాజిర్లను ఏ మాత్రం లెక్క చేయలేదని నేను ఇంతకు ముందు కూడ తెలియజేయడం జరిగింది. ఆపై ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణం! నేను వారిని అనగా మదీనాలో ఉన్నటు వంటి ఖైదీలను, బానిసలను తప్పకుండా హతమార్చుతాను. కాని అమర్ బిన్ ఆస్ రజి వారికి నచ్చజెప్పుటకు చాలా వరకు ప్రయత్నించారు. ఆ ప్రయత్నం వలన చివరికి ఉబైదుల్లాహ్ బిన్ ఉమర్ తన ఆలోచనలను విరమించుకొని, తన ఖడ్గాన్ని అమర్ బిన్ ఆస్ రజికు అప్పగించారు. ఆ తరువాత సఅద్ బిన్ అబీ వఖాస్ రజి వారికి నచ్చజెప్పుటకు వచ్చినప్పుడు వారితో ఉబైదుల్లాహ్ బిన్ ఉమర్ వాదనలు చేశారు. నేను ముందుగా తెల్పినట్లుగా హజ్రత్ ఉస్మాన్ రజితో కూడ వాగ్వివాదం జరిగింది. ప్రజలు ఇరువురిని వేరు వేరు చేశారు. ఈ క్రమంలో మనకు మరొక కథనము కూడ లభిస్తుంది. ఈ ఘటన జరిగినప్పటికి ప్రజలు ఇంకా హజ్రత్ ఉస్మాన్ రజి బైఅత్ చేయలేదు. అనగా హజ్రత్ ఉస్మాన్ రజి ఇంకా ఖలీఫాగా ఎన్నుకోబడలేదు. ఈ విషయాన్ని కూడ ముందే తెలియజేయడం జరిగింది. (సీరత్ ఉమర్ ఫారూఖ్ రజి ముహమ్మద్ రజా (అనువాదం) పుట 342-343, ప్రచురణ మక్తబ ఇస్లామీయ లాహోర్ 2010).

అదే విధముగా హజ్రత్ ఉబైదుల్లాహ్‌కు ఆ తరువాత బంధించారని కూడ మరొక కథనములో ప్రస్తావించబడింది. హజ్రత్ ఉస్మాన్ రజి బైఅత్ చేసిన తరువాత వారు ఖలీఫాగా బాధ్యతలు చేపట్టిన తరువాత హజ్రత్ ఉబైదుల్లాహ్‌ను హజ్రత్ ఉస్మాన్ రజి ముందు ప్రవేశపెట్టారు. అప్పుడు అమీరుల్ మోమినీన్ ముహాజిర్లను, అన్సార్‌లను ఉద్దేశించి ఇస్లాంకు కలంకం తెచ్చిన ఈ వ్యక్తి విషయంలో మీ అభిప్రాయాలను తెలియజేయండి అని కోరారు. అందుకు హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి అతనిని వదిలి వేయడం అన్యాయమవుతుంది, కావున నా అభిప్రాయం ప్రకారం అతనిని అనగా ఉబైదుల్లాహ్ బిన్ ఉమర్‌ను హతమార్చవలెను అని తన అభిప్రాయాన్ని తెలిపారు. కాని మరికొందరు ముహాజిర్ అనుచరులు మాత్రం ఆ అభిప్రాయాన్ని వ్యతిరేకించారు. ఎంతో కఠినముగా ఖండించారు. ఆపై ఎంతో ఆవేదనతో " కొన్ని రోజుల క్రితమే ఉమర్ రజి హత్య చేయబడ్డారు. నేడే వారి కుమారుడిని హతమార్చుదురా? అని ప్రశ్నించారు. ఆ ప్రశ్న అక్కడి వారందరిని మౌనం దాల్చునట్లుగా చేసింది. హజ్రత్ అలీ రజి కూడ మౌనంగానే ఉండిపోయారు. ఆ తరువాత మరల హజ్రత్ ఉస్మాన్ రజి ఈ సున్నితమైన సమస్యకు తగిన పరిష్కారం ఏమిటో చెప్పండి, సలహా ఇవ్వండి అని మరల కోరారు. హజ్రత్ అమర్ బిన్ ఆస్ రజి ఆ సమూహంలోనే ఉన్నారు. వారు ఇలా అన్నారు. అల్లాహ్ తాలా ఈ విషయంలో మిమ్ములను దూరముగా ఉంచాడు. ఈ సమస్య మీరు అమీరుల్ మోమినీన్‌గా ఎన్నుకోబడక ముందు ఎదురైన సమస్య. ఆ ఘటన మీ ఖిలాఫత్ కాలంలో జరిగింది కాదు. కావున ఈ విషయంలో మిమ్ములను ఎవరు కూడ బాధ్యులు చేయరు అని సమాధానం ఇచ్చారు. కాని ఈ సమాధానంతో హజ్రత్ ఉస్మాన్ రజి సంతృప్తి చెందలేదు. పైగా జరిగిన రక్తపాతానికి నష్టపరిహారం చెల్లించినచో సరిపోతుందని భావించారు.

అందుకే హత్య చేయబడిన వారి తరుపున స్వయముగా పెద్దమనిషిగా నిలబడి వారి హత్యకు తగిన నష్టపరిహారాన్ని నిర్ణయించి ఆ నగదును కూడ తన ధనములో నుండే చెల్లించెదనని తెలిపారు. (సయ్యిదినా హజ్రత్ ఉమర్ ఫారూఖ్ ఆజం రజి ముహమ్మద్ హుస్సైన్ హైకల్ అనువాదం పుట 881-882, ప్రచురణ ఇస్లామీయ కుతుబ్ ఖాన లాహోర్ ) ఈ విషయానికి చెందిన మరొక కథనము కూడ గలదు.

తారీఖే తబ్రీలో ఈ విధముగా గలదు: హజ్రత్ ఉస్మాన్ రజి హజ్రత్ ఉబైదుల్లాహ్‌ను హర్‌మజాన్ కుమారుడికి అప్పగిస్తూ, తన తండ్రిని హత్య చేసినందున శిక్షగా ఇతనిని కూడ హత్యచేయమని సూచించారు. కాని హర్‌మజాన్ కుమారుడు వారిని క్షమించివేశారు. హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ ఘటనను ఈ విధముగా తెలియజేశారు. ఒక సమస్యను పరిష్కరించు సందర్భములో వారు ఈ విషయాన్ని తెలిపారు. దీనిని గత జుమా ప్రసంగంలో కూడ సంక్షిప్తముగా ప్రస్తావించాను. నేడు క్లుప్తముగా తెలియజేయుదును. సమస్య ఏమిటనగా, హత్యచేయబడిన అవిశ్వాసుడికి బదులుగా ముసల్మానుడికి మరణ శిక్షను విధించవచ్చునా?. మరియు సంధి కుదుర్చుకున్న అవిశ్వాసుడికి బదులుగా ముసల్మానుడికి మరణ శిక్ష విధించవచ్చునా?.

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఇలా తెలిపారు: తబ్రీలో ఖుమాజ్ బాన్ బిన్ హుర్‌ముజాన్ తన తండ్రి హత్యోదంతమును గూర్చిన ఘటనను ఈ విధముగా తెలిపారు. హుర్‌ముజాన్ ఒక ఈరానీ నాయకుడు. నక్షత్రాలను పూజించు మతానికి చెందినవాడు. హజ్రత్ ఉమర్ రజి ను హత్యచేయు పన్నాగంలో హుర్‌ముజాన్ హస్తం ఉన్నట్లుగా అనుమానించేవారు. ఈ అనుమానం వలన ఎలాంటి దర్యాప్తు చేయకుండానే ఆవేశానికి గురైన హజ్రత్ ఉమర్ కుమారుడు హజ్రత్ఉబైదుల్లాహ్ రజి హుర్‌ముజాన్‌ను హత్యచేశారు. వారి కుమారుడు మరల ఇలా తెలిపాడు: ఈరానీ ప్రజలు మదీనాలో ఒకరు మరొకరితో కలసిమెలసి ఉండేవారు. పరదేశానికి వెళ్ళినప్పుడు మాతృదేశ భక్తి చాలా ఎక్కువ బహిర్గతమవడం సహజ సిద్ధం. ఒక రోజు హజ్రత్ ఉమర్ రజిను హత్య చేసిన హంతకుడు ఫిరోజ్ నా తండ్రిని కలిసాడు. ఆ సమయంలో అతని వద్ద ఒక చురకత్తి ఉన్నది. అది రెండు వైపుల పదునుగా ఉన్నది. నా తండ్రి (హుర్‌ముజాన్ కుమారుడు తెల్పుచున్నాడు) ఆ చురకత్తిని చేతితో పట్టుకొని ఈ నగరంలో ఈ కత్తితో నీకు పని ఏమిటి? అని అడిగారు. అనగా ఈ నగరం చాలా శాంతియుత నగరం కదా!, ఇందులో ఆయుధాలతో పని ఏమియున్నది? అని అర్థం. అందుకు అతడు నేను ఈ కత్తితో ఒంటెల పని పడతాను అని సమాధానం ఇచ్చాడు. అలా వారివురు మాట్లాడుకొనుచుండగా ఎవరో చూశారు. హజ్రత్ ఉమర్ రజి హత్య చేయబడినప్పుడు ఆ వ్యక్తి ఈ చురకత్తిని హుర్‌ముజాన్ ఫిరోజ్‌కు ఇస్తుండగా నేను చూశాను అని స్వయముగా సాక్ష్యాన్నిచ్చాడు. అందుకు వెంటనే హజ్రత్ ఉమర్ రజి చిన్న కుమారుడు హజ్రత్ ఉబైదుల్లాహ్ నా తండ్రిని హతమార్చాడు. హజ్రత్ ఉస్మాన్ రజి ఖలీఫాగా ఎన్నుకోబడిన తరువాత వారు నన్ను పిలిపించి ఉబైదుల్లాహ్‌ను బదించి నాకు అప్పగించారు. ఆపై ఇలా అన్నారు. ఓ కుమారుడా! ఇతడే నీ తండ్రిని హతమార్చాడు. కావున మా కంటే నీవు ఇతనిని శిక్షించుటకు ఎక్కువ అర్హతను కల్గియున్నావు. కావున ఇతనిని తీసుకొని వెళ్ళుము, ప్రతికారముగా హతమార్చుము అని అన్నారు. నేను అతనిని తీసుకొని నగరం బయటికి వచ్చాను. దారిలో నాకు ఎదురైన ప్రతి వ్యక్తి నా వెంట వచ్చేవాడు. కాని ఏ వ్యక్తి కూడ ఎదురించలేదు. నేను అతనిని విడిచి పెట్టాలని మాత్రమే వారు నన్ను అభ్యర్థించేవారు. కావున నేను ముసల్మానులందరిని ఉద్దేశిస్తూ " ఇతనిని హతమార్చు అధికారం నాకు లేదా? అని ప్రశ్నించగా అందరు "అవును, అతనిని హతమార్చు హక్కు నీకు ఉన్నది, " అని సమాధానం ఇచ్చారు. ఆపై అందరు " ఇలాంటి చెడ్డ పని ఎందుకు చేశావు? "అని హజ్రత్ ఉబైదుల్లాహ్‌ను తిట్టారు. ఆపై మరల నేను " ఇతనిని నానుండి విడిపించే హక్కు మీకు ఉన్నాదా? " అని మరల ప్రశ్నించాను. అందుకు వారు " ఏ మాత్రం లేదు" అని సమాధానం ఇచ్చారు. ఆపై " ఇలాంటి పని ఎందుకు చేశావు?, ఎలాంటి ఆధారము లేకుండా అతని తండ్రిని ఎందుకు హత్య చేశావు అని "మరల ఉబైదుల్లాహ్‌ను తిట్టారు. ఆ తరువాత నేను ఉబైదుల్లాహ్‌ను అల్లాహ్ మరియు ఆ అనుచరుల అభ్యర్థన మేరకు వదిలి వేశాను. అందుకు ముసల్మానులు పట్టరాని సంతోషంతో నన్ను తమ భుజాలపై ఎక్కించుకొని వచ్చారు. దేవుని ప్రమాణం! నేను నా ఇంటి వరకు ప్రజల తలలను దాటుతూ, వారి భుజాలపై నడుస్తూ ఇంటికి చేరుకున్నాను. వారు నా కాలును నేలపై పెట్టనివ్వలేదు. మరొక కథనము ద్వారా కూడ అనుచరుల ఈ విధానం మనకు అద్దం పడుతుంది. వారు ముస్లిమేతరుడి హత్యకు బదులుగా ముస్లిం హంతకుడిని శిక్షించేవారు. అదే విధముగా ఏ ఆయుధముతోనైన ఒక వ్యక్తి మృతి చెందినచో ఆయుధం గల వ్యక్తిని శిక్షించేవారు. అదే విధముగా హంతకుడిని పట్టుకునేది, అతడిని శిక్షించేది ప్రభుత్వమే అనే విషయం కూడ బహిర్గతమవుతుంది. ఎందుకనగా, హజ్రత్ ఉమర్ రజి కుమారుడు ఉబైదుల్లాహ్‌ను బంధించారని తెలుస్తుంది. హజ్రత్ ఉస్మాన్ రజియే బంధించుటకు ఆదేశించారు. ఆపై అతనిని శిక్షించు బాధ్యతను కూడ హుర్‌ముజాన్ కుమారుడికే అప్పగించారు. అంతేగాని హుర్‌ముజాన్ వారసులలో ఎవరు కూడ ఈ ఘటనపై వ్యాజ్యం వేయలేదు. మరెవరు కూడ వారిని బంధించలేదు.

ఈ చోట హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి మరల ఈ విధముగా తెలిపారు: ఇక్కడ తలెత్తిన అనుమానంను కూడ దూరం చేయడం చాలా ముఖ్యం. ఆ అనుమానం ఏమిటనగా, హజ్రత్ ఉస్మాన్ రజి చేసినట్లుగా హంతకుడిని హత్యచేయబడిన వారి వారసులకు అప్పగించవలెనా? లేకా ప్రభుత్వమే హంతకుడిని శిక్షించాలా?. కావున ఇక్కడ గుర్తుంచుకోవలసిన విషయమేమనగా ఇది కేవలం ఒక భాగ సమస్యయే. ఈ సమస్యకు పరిష్కారమును ఇస్లాం ధర్మము ఆయా కాలాలకు అనుగుణముగా అనుసరించ వచ్చుననే స్వతంత్రాన్ని కల్పించింది. జాతి, తమ సాంప్రదాయాలు, ఆయా పరిస్థితుల దృష్ట్యా ఏ విధానమును ఎంచుకున్నచో చాలా మంచిదో ఆలోచించి నిర్ణయాన్ని తీసుకోవాలి. ఈ రెండు విధానాలు కూడ ప్రత్యేక సమయ సందర్భాలలోనే లాభానిస్తాయి అనడంలో ఎలాంటి సంకోచం లేదు.

(తఫ్సీరే కబీర్, సంపుటి 2, పుట 359-361)

ఈ వివరాలు తెల్పిన తరువాత ఇప్పుడు నేను హజ్రత్ ఉమర్ రజికు చెందిన మరికొన్ని విషయాలను మీ ముందు ప్రస్తావించెదను. మృతి చెందు సమయంలో హజ్రత్ ఉమర్ రజి వినయ విధేయతలు ఏ విధముగా ఉండేవి?. ఈ లక్షణాలను గూర్చి వారి కుమారుడే స్వయముగా ఈ విధముగా తెల్పుచున్నాడు. హజ్రత్ ఉమర్ రజి తన కుమారుడితో ఇలా అన్నారు. నా శవ వస్త్రాన్ని నాకు సరిపడునంత మాత్రమే తీసుకరమ్ము. ఒకవేళ అల్లాహ్ సన్నిధిలో నాకు లాభదాయకమున్నచో అతడు ఈ వస్త్రాల కన్న మంచి వస్త్రాలను నాకు ఇస్తాడు. ఒకవేళ నాకు లాభదాయకం లేనిచో అతడు నా నుండి ఈ వస్త్రాన్ని కూడ లాక్కొంటాడు. లాక్కొవడంలో కూడ తొందరను చూపుతాడు. అదే విధముగా నా సమాధి విషయంలో కూడ సమానత్వమును పాటించండి. ఒకవేళ అల్లాహ్ సన్నిధిలో నాకు లాభదాయకమున్నచో అతడు నా సమాధిని నా కను చూపు మేరకు విశాల పర్చును. ఒకవేళ అతని సన్నిధిలో లాభదాయకం లేనిచో అతడు ఈ సమాధినే నా కోసం ఇరుకుగా చేయును. ఫలితముగా నా ప్రక్క టెముకలు విరిగిపోవును. అదే విధముగా నన్ను సమాధి చేయుటకు తీసుకవెళ్ళునప్పుడు మహిళలను వెంట రానివ్వకండి. నా అర్హతకు మించి నన్ను పొగడకండి. ఎందుకనగా నా గురించి అల్లాహ్ తాలాకే అందరి కంటే ఎక్కువగా తెలుసును. మీరు నన్ను సమాధి చేయుటకు తీసుకవెళ్ళునప్పుడు వడివడిగా నడవండి. ఒకవేళ అల్లాహ్ సన్నిధిలో నాకు లాభదాయకమున్నచో మీరు నన్ను అట్టి లాభం వైపుకు పంపుచున్న వారగుదురు. ఒకవేళ లాభదాయకం లేనిచో మీరు మీ భుజాలపై నా చెడును మోస్తున్న వారగుదురు. ( తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 273, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహరూత్).

అదే విధముగా హజ్రత్ ఉమర్ రజి తనను ముష్క్ అనగా కస్తూరీతో స్నానం చేయించకూడదని చెప్పినట్లు కూడ గలదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 279, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి ఇలా ఉల్లేఖించారు: నేను హజ్రత్ ఉమర్ రజి వద్దకు వెళ్ళాను. ఆ సమయంలో వారి తల వారి కుమారుడైన ఉబైదుల్లాహ్ తొడపై ఉన్నది. నన్ను చూసిన తరువాత హజ్రత్ ఉమర్ రజి తన తలను నేలపై పెట్టమని అన్నారు. అందుకు ఉబైదుల్లాహ్ నా తొడ మరియు నేల ఇంచుమించు రెండు ఒకే ఎత్తులో ఉన్నవి అని సమాధానం ఇచ్చారు. అనగా మధ్యలో అంత ఖాళీ స్థలం ఏమి లేదని అర్థం. హజ్రత్ ఉమర్ రజి రెండవ సారి లేదా మూడవ సారి మరల ఇలా అన్నారు. నీకు మేలు జరుగును గాకా! నా తలను నేలపై పెట్టుము అని అన్నారు. అలా నేలపై పెట్టగా హజ్రత్ ఉమర్ రజి తమ కాళ్ళను ఒకదానితో మరొకదానిని కలిపి పడుకున్నారు. కథకుడు మరల ఇలా తెల్పినాడు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి ఒకవేళ అల్లాహ్ తాలా నన్ను క్షమించనిచో నేను నా తల్లి ఇరువురం నాశనమైపోతాము అని ఆవేదనను వ్యక్తపరిచారు. ఈ ఆవేదనతోనే చివరికి వారు రజి మృతి చెందారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 274-275, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ సమాక్ హన్ఫీ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి నాతో ఇలా అన్నారు. నేను హజ్రత్ ఉమర్ రజి ను "అల్లాహ్ తాలా మీ ద్వారా నూతన నగరాలను ఏర్పాటు చేయించాడు. మీ కాలంలో ఎన్నో విజయాలను చేకూర్చినాడు. మీ ద్వారా ఫలాన ఫలాన పనులు చేయించాడు. " అని ప్రశ్నించగా అందుకు హజ్రత్ ఉమర్ రజి " ఈ పనులన్నింటి వలనైన నేను ఎలాంటి భారాన్ని, ఎలాంటి శిక్షను పొందకుండా మోక్షమును పొందినచో చాలు" అని అన్నారు.

అనగా నేను గొప్ప గొప్ప పనులు చేపట్టినా కూడ నాకు అందులో ఏ మాత్రం గర్వం లేదు. నా కాలంలో ఎన్నో గొప్ప గొప్ప విజయాలు లభించాయి. పైగా ప్రజలలో అల్లాహ్ తాలా పట్ల భయభ్రాంతులు పెరిగిపోయాయి. అందుకే ప్రజలు తమ పరలోక చింతనలో మునిగిపోయి ఉన్నారు.

జైద్ బిన్ అస్లం తన తండ్రిని ఆధారం చేసుకొని ఈ విధముగా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ రజికు మృత్యు ఘడియలు సమీపిస్తున్నప్పుడు వారు రజి ఇలా అన్నారు. మీరు నా పాలన విషయంలో నన్ను అనుమానిస్తున్నారు. దేవుని ప్రమాణం! లా అలైయ్యా వలా లీక అనగా ఎలాంటి ప్రతిఫలమును, శిక్షలను ఆశించకుండానే మోక్షాన్ని పొందాలని నేను కోరుకుంటున్నాను. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ భాగం 3, పుట 267, జికర్ హిజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990).

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజి ఈ విషయంను గూర్చి ఇలా తెలిపారు: " హజ్రత్ ఉమర్ రజి ఎంత గొప్ప వ్యక్తిత్వం గల వారనగా, వారు ఇస్లామీయ సమాజ చింతన, ఆవేదనలోనే తమ జీవితమును గడిపారు. వారు అన్ని సందర్భములో గొప్పగొప్ప త్యాగాలను చేసిచూపారు. స్థాయి పరంగా ఆ త్యాగాలు హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్హు త్యాగాల స్థాయికి చేరుకోలేదు. కాని సంకల్పం, ఉద్దేశం దృష్ట్యా ఇరువురు సమాన స్థాయిలో నిలిచారు. హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందినప్పుడు హజ్రత్ ఉమర్ రజి కన్నుల వెంట కన్నీరు కారాయి. ఆ సమయంలో హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. అల్లాహ్ తాలా అబూబకర్ రజియల్లాహ్ అన్హు కు శుభములను చేకూర్చుగాకా!, వారిని అధిగమించాలని నేను ఎన్నో సార్లు ప్రయత్నించాను. కాని ఎన్నడు అధిగమించలేక పోయాను. ఒక సందర్భములో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఆదేశించారు: ధనమును తీసుకరండి. నేను నా సగం నగదును తీసుకొని వచ్చాను. వస్తూ వస్తూ ఈ రోజు నేను అబూబకర్ కంటే ఎక్కువ ధనంను చెల్లిస్తున్నాను. కావున స్థాయి పరంగా కూడ ఎదిగిపోతాను అని ఆలోచించాను. కాని నా కంటే ముందే అబూబకర్ అక్కడి చేరుకున్నారు. వారితో రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంకు బంధుత్వం ఉన్నందున మరియు వారి గురించి పూర్తిగా తెలిసినందున వారు ఇంట్లో ఏమి వదలకుండా తీసుకవచ్చారని భావించి హుజూర్ (స) అబూబర్ ఇంట్లో ఏమైన వదిలిపెట్టావా? అని అడిగారు. అందుకు వారు రజి ఇంట్లో అల్లాహ్ మరియు అతని ప్రవక్త నామమును వదిలి పెట్టి వచ్చాను అని సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని తెలిపి హజ్రత్ ఉమర్ రజి ఎక్కిఎక్కిపడి ఏడ్చారు. ఆ సమయంలో కూడ నేను వారి స్థాయిని అధిగమించలేక పోయాను." హజ్రత్ ముస్లేహ మౌవూద్ రజి ఇలా తెలిపారు: " ఇవి వారి త్యాగాలు. హజ్రత్ అబూబకర్ రజియల్లాహ్ అన్హు అంతకు ముందుకూడ దైవ మార్గంలో ఖర్చుచేసేవారు. కాని ప్రత్యేక సందర్భాలు వచ్చినప్పుడు ఇంట్లో ఉన్నదంతయు తీసుకవచ్చేవారు. ఒకవైపు అలాంటి వారు ఉన్నారు. కాని మరోవైపు ఇలాంటి వారు ఉన్నారు. వారికి తమ సంపదలో 10వ భాగంను కూడ త్యాగం చేయు భాగ్యం లభించడం లేదు. ఆపై మేము కోల్పోయాం అని ఏడుస్తుంటారు. హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హ్ మృతి చెందు సమయంలో పదే పదే కన్నుల నుండి కన్నీరు వచ్చెది. పైగా ఆ సమయంలో వారు ఓ అల్లాహ్! నేను ఏ అనుగ్రహానికి అర్హుడను కాను, నేను కేవలం నీ శిక్ష నుండి కాపాడబడినచో చాలును అని మాత్రమే భావిస్తున్నాను అని దుఆ చేసేవారు. "

(ఖుత్బాతే మహ్మూద్, సంపుటి 10, పుట 24).

హజ్రత్ ఉమర్ రజి జనాజ నమాజ్ చదవడం, సమాధి చేయడంను గూర్చి ఈ విధముగా గలదు. వారి కుమారుడైన హజ్రత్ ఉబైదుల్లాహ్ రజి వారికి స్నానం చేయించాడు. హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా ఉల్లేఖించారు. మస్జిదే నబ్వీలో హజ్రత్ ఉమర్ రజి గారి జనాజ నమాజ్‌ను చదివించడం జరిగింది. హజ్రత్ సుహైబ్ రజి వారి జనాజ నమాజ్‌ను చదివించారు. వారి జనాజ నమాజ్‌ను రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మెంబర్ మరియు సమాధి మధ్యలో చదివించడం జరిగింది. హజ్రత్ జాబిర్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ రజిను సమాధిలోకి దించడం కోసం ఉస్మాన్ బిన్ అఫ్ఫాన్ రజి, సయీద్ బిన్ జైద్ రజి, సుహైబ్ బిన్ సన్నాన్ మరియు అబ్దుల్లాహ్ బిన్ ఉమర్ రజి సమాధిలోకి దిగారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, భాగం 3, పుట 279-281, ......దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1990) (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ భాగం 4, పుట 166, దారుల్ కుతుబుల్ ఇల్మియత్, 2003).

వీరే గాకుండా హజ్రత్ అలీరజి, హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ రజి, హజ్రత్ సఅద్ బిన్ అబీ వఖాస్ రజి, హజ్రత్ తల్హా రజి, హజ్రత్ జుబైర్ బిన్ అవామ్ రజిలు కూడ పాల్గొన్నట్లుగా పేర్కొనడం జరిగింది. (సయ్యిదినా హజ్రత్ ఉమర్ ఫారూఖ్ ఆజం రజి, ముహమ్మద్ హుస్సైన్ హైకల్, అనువాదం 867-868, ఇస్లామీ కుతుబ్ ఖానా లాహోర్, (అల్ ఫారూఖ్ షిబ్లీ నూఅమాని, పుట 169, దారుల్ ఇషాఅత్ కరాచి 1991).

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇలా తెలిపారు: "సత్పురుష్ల ప్రక్కన సమాధి చేయబడడం కూడ ఒక భాగ్యమే. హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు ను గూర్చి ఈ విధముగా లిఖించారు: మరణ ఘడియలు సమీపిస్తున్న తరుణంలో ఆల హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధి ప్రక్కన ఉన్నటు వంటి ఖాళీ స్థలంలో సమాధి చేయబడుటకు అనుమతించాలని హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్హాకు సందేశాన్ని పంపారు. హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్హా త్యాగము చేస్తూ ఆ స్థలాన్ని వారికి కేటాయించారు. ఆపై మా బఖియ లీ హుమ్మ బఅద జాలిక అనగా ఆల హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధి ప్రక్కన సమాధి చేయబడాలని భావించాను. కాని ఇకపై నాకు ఆ బాధ కూడ లేదు. అని అన్నారు. "

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 286)

మరొక హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెల్పుచున్నారు:

"సంపూర్ణ ప్రేమతో అల్లాహ్‌తో అనుబంధాన్ని పెంచుకునే ఏ వ్యక్తిని కూడ అల్లాహ్ తాలా ఎన్నడు వృధా కానివ్వడు. ప్రపంచంలో ఉన్న ప్రతీది ఆ వ్యక్తికి శత్రువుగా మారిన కూడ (ఏ నష్టం వాటిల్లదు). అల్లాహ్‌ను కోరుకునే ఏ వ్యక్తికి ఎలాంటి నష్టం గాని, ఇబ్బంది గాని కలుగదు. నిజాయితి పరులను అల్లాహ్ నిస్సహాయులుగా, నిరాధారులుగా వదిలి వేయదు. అల్లాహు అక్బర్! ఆ ఇరువురి (అబూబకర్ రజి, ఉమర్ రజి) నిజాయితి, స్వచ్ఛత ఎంత గొప్పదో చూడండి. ఆ ఇరువురు ఎంతో శుభప్రదమైన చోట సమాధి చేయబడ్డారు. ఒకవేళ మూసా (అ), ఈసా (అ) ఇరువురు సజీవంగా ఉన్నచో వారిలో ఉన్నటు వంటి నిజాయితి వలన వారు కూడ ఆ ప్రాంతంలోనే సమాధి చేయబడాలని కోరుకుంటారు. కాని ఈ అద్భుత అవకాశం కేవలం ఆకాంక్షించడం వలనగాని, పదే పదే కోరుకోవడం వలనగాని లభించదు. ఈ అవకాశం కేవలం సకల లోకాల సంరక్షకుడు, వైభవోపేతుడైన అల్లాహ్ దయానుగ్రహాలతోనే సాధ్యం. ఈ అనుగ్రహం కూడ ఎవరిపై దైవానుగ్రహం కురుస్తుందో వారికే లభిస్తుంది. " (సిర్రుల్ ఖిలాఫా, రుహాని ఖజాయిన్ సంపుటి 8, పుట 346, ఉర్దూ అనువాదం పుట 78)

హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు ఇలా తెల్పుచున్నారు: " హజ్రత్ ఉమర్ రజి మృత్యువుకు దగ్గరవుచున్న వేళలో తాను కూడ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పాదాల చెంత సమాధి చేయబడినచో ఎంత బాగుండునో అనే ఆలోచనతోనే చింతించేవారు. అందుకే వారు హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా గారికి ఒకవేళ మీరు నన్ను హుజూర్ (స) ప్రక్కన సమాధి చేయబడుటకు అనుమతించినచో బాగుటుందని సందేశాన్ని పంపారు. హజ్రత్ ఉమర్ రజి ఎంత గొప్ప వ్యక్తిత్వం గలవారనగా, వారిని గూర్చి క్రైస్తవ రచయితలు కూడ ఈ ప్రపంచంలో వారి వలే మరెవరు కూడ పరిపాలన చేయలేదని గొప్పగా వ్రాసారు. క్రైస్తవ రచయితలు ఓ వైపు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లంను దూషిస్తుంటారు. కాని మరోవైపు హజ్రత్ ఉమర్ రజిను పొగడుతుంటారు. ఇంతగొప్ప వ్యక్తి, ఎల్లప్పుడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సాన్నిహిత్యంలో ఉన్న వ్యక్తి మృత్యు ఒడిలోకి చేరువేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం పాదాల చెంత సమాధి చేయబడాలని ఆకాంక్షిస్తున్నాడు. ఒకవేళ రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం దేవుని ప్రీతి కొరకు పని చేయలేదని వారి ఏ పని ద్వారానైన నిరూపించ బడినచో హజ్రత్ ఉమర్ రజి వంటి గొప్ప వ్యక్తి అంత ఉన్నత స్థాయికి చేరుకొని హుజూర్ (స) పాదాల చెంత చోటు దొరకాలని ఎలా ఆకాంక్షించ గలరు." (దునియాకా మోహ్‌సిన్, అన్వారుల్ ఉలూమ్, సంపుటి 10, పుట 262).

ఇది ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం స్థాయి. ఈ కారణం చేతనే హజ్రత్ ఉమర్ రజి హుజూర్ (స) పాదాల చెంత సమాధి చేయబడాలని కోరుకున్నారు.

హజ్రత్ ఉమర్ రజి మరణం:-

హజ్రత్ ఉమర్ రజి ఏ వయస్సులో మృతి చెందారు? అనే అంశంలో కూడ అనేక భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. వారు జన్మించిన తేది విషయంలో కూడ భిన్న కథనాలు గలవు. ఈ కారణం చేతనే హజ్రత్ ఉమర్ రజి మృతిని గూర్చి అనేకులు వివిధ కథనాలను పేర్కొన్నారు. ఈ క్రమంలోనే తబ్రీ, ఉసదుల్ ఘాబా, అల్ బదాయత్ వన్నిహాయత్, రియాజే నజ్రత్, తారీఖే ఖులఫాలలో అనేక కథనాలు పొందుపర్చబడ్డాయి. వాటిని అనుసరించి వారు 53, 55, 57, 59, 61, 63, 65 సంవత్సరాల వయస్సులో మృతి చెందినట్లు గలదు. (తారీఖే తబ్రీ, అనువాదం సంపుటి 3, భాగం 1, పుట 211, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి 2003)( ఉసదుల్ ఘాబా సంపుటి 4, పుట 166, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) ( అల్ బదాయతు వన్నిహాయతు భాగం 10, పుట 192-194, ప్రచురణ దారుల్ హిజర్ 1998) ( రియాజ్ అన్నజ్రత్ పటు 418-419, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్) ( తారీఖుల్ ఖులఫా ఇమాం జలాలొద్దీన్ సుయూతీ అనువాదం పుట 168, ముంతాజ్ అకాడమి లాహొర్).

సహి ముస్లిం తిర్మిజీలో పేర్కొన్న కథనాల ప్రకారం హజ్రత్ ఉమర్ రజి వయస్సు 63 సంవత్సరాలు అని పేర్కొనబడింది. హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి కథనము మేరకు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందునాటికి 63 సంవత్సరాల వయస్సు అని పేర్కొన్నారు. అదే విధముగా హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందునాటి వారి వయస్సు కూడ 63 సంవత్సరాలే అని పేర్కొనబడింది. (సహి ముస్లిం, కితాబుల్ ఫజాయిల్ , బాబ్ కమ్‌సున్ అన్నబియ్యు సల్లల్లాహు అలైహి వసల్లం యౌముల్ ఖబ్జు హదీస్ 6091) ( సునన్ తిర్మిజి కితాబుల్ మనాకిబ్, బాబ్ ఫి సునన్ అన్నబిస కం కాన హీన మాత హదీస్ 3653).

హజ్రత్ ఉమర్ రజి మృతిని గూర్చి కొందరు అనుచరులు తమ అభిప్రాయాలను ఈ విధముగా వెల్లడించారు. హజ్రత్ ఇబ్నే అబ్బాస్ రజి ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ ఉమర్ రజి భౌతికాయాన్ని జనాజ కోసం తీసుకవచ్చారు. ప్రజలు చుట్టు గుమిగుడారు. వారిని భుజాలపైకి ఎత్తుకోవడానికి ముందే దుఆలు చేయసాగారు. ఆ తరువాత జనాజ నమాజ్‌ను చదివారు. నేను కూడ వారిలో ఉన్నాను. ఒక వ్యక్తి నా భుజాన్ని పట్టుకోగా నేను వణికిపోయాను. ఆ వ్యక్తి ఎవరు? అని చూడగా వారు హజ్రత్ అలీ బిన్ అబూతాలిబ్ రజి. వారు కూడ హజ్రత్ ఉమర్ రజి మన్ననల కోసం దుఆలు చేశారు. ఆపై ఇలా అన్నారు. నేను ఒకరి సత్కార్యములను అనుసరిస్తూ అల్లాహ్ ప్రీతిని పొందుటకు మీరు మీ కంటే గొప్ప వ్యక్తిగా మరొకరిని విడిచిపోలేదు. దేవుని ప్రమాణం! మిమ్ములను కూడ మీ మిత్రుల చెంతనే సమాధి చేస్తారని నేను గ్రహించాను. అనగా హజ్రత్ ఉమర్ రజిను వారి మిత్రులతో పాటు సమాధి చేయుదురు. నేను దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నోటి ద్వారా ఎన్నో సార్లు జహబ్‌తు అనా వ అబూబకరిన్ వ ఉమరు, వ దఖల్‌తు అనా వ అబూబకరిన్ వ ఉమరు వఖరజ్‌తు అనా వ అబూబకరిన్ వ ఉమరు అనగా నేను అబూబకర్ మరియు ఉమర్ వెళ్ళాము, నేను అబూబకర్ మరియు ఉమర్ ప్రవేశించాము, నేను అబూబకర్ మరియు ఉమర్ బయటికి వచ్చాము. అని పలుకుచుండగా నేను విన్నాను. (సహి బుఖారి కితాబుల్ ఫజాయిల్ అస్‌హాబున్నబి సల్లల్లాహు అలైహి వసల్లం బాబ్ మనాకిబ్ ఉమర్ బిన్ ఖత్తాబ్ హదీస్ 3685).

అనగా వివిధ కథనాలను తెల్పుచూ ఈ వాక్యమును ప్రస్తావించేవారు.

జఅఫర్ బిన్ ముహమ్మద్ తన తండ్రిని ఆధారము చేసుకొని ఈ విధముగా తెలిపారు: హజ్రత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజిను స్నానం చేయించి, వస్త్రాన్ని ధరింపజేసి మంచంపై పడుకోబెట్టారు. ఆ సమయంలో హజ్రత్ అలీ వారి వద్ద నిలబడి వారిని పొగడారు. ఆ క్రమంలోనే ఇలా అన్నారు. దేవుని ప్రమాణం! ఈ దుప్పటిలో కప్పబడిన వ్యక్తి కంటే ఇష్టమైన వారు ఈ ప్రపంచంలో మరెవరు కూడ లేరు. నేను వారి సత్కార్యముల పేరుతో దేవున్ని కలుసుకుంటాను. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ భాగం 3, పుట 282, ..... ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 1990)

అబూ మఖ్లద్ ఇలా ఉల్లేఖించారు: హజ్రత్ అలీ బిన్ అబూ తాలిబ్ రజి ఇలా ఉల్లేఖించారు. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం మృతి చెందక పూర్వమే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత అబూబకర్ రజి మా అందరిలోకన్న గొప్పవారని తెలుసుకున్నాము. అదే విధముగా హజ్రత్ అబూబకర్ రజి మృతి చెందక ముందే హజ్రత్ అబూబకర్ రజి తరువాత మా అందరిలో కన్న హజ్రత్ ఉమర్ రజియే గొప్పవారని తెలుసుకున్నాము.

(సీరత్ ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ఇబ్నే జోజి, పుట 212, ప్రచురణ మిసర్ అజ్‌హర్).

జైద్ బిన్ వహాబ్ రజి ఇలా ఉల్లేఖించారు. మేము హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూద్ రజి వద్దకు చేరుకున్నాము. వారు హజ్రత్ ఉమర్ రజిను

గూర్చి ప్రస్తావించారు. ఆ క్రమంలో వారు ఎంతగా ఏడ్చారనగా వారి కన్నీరుతో అక్కడి కంకర రాళ్ళుకూడ తడిసిపోయాయి. మరల వారు రజి ఇలా అన్నారు. హజ్రత్ ఉమర్ రజి ఇస్లాం కొరకు ఎంతో గొప్ప వైభవంగలవారు. ప్రజల కొరకు వారు ఒక పటిష్టమైన కోటలాంటి వారు. ప్రజలు వారిని సంప్రదించేవారు, సఫలీకృతులయ్యేవారు. వారి మృతి వలన ఆ కోటలు బీటలు పారాయి. ప్రజలు ఇస్లామీయ బోధనల నుండి దూరమైపోయారు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 283, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 1990).

అబూ వాయిల్ ఇలా ఉల్లేఖించారు. హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ మసూవూద్ రజి ఇలా తెలిపారు. ఒకవేళ హజ్రత్ ఉమర్ రజి విజ్ఞానంను త్రాసులోని ఒక పళ్ళెంలో పెట్టినచో రెండవ పళ్ళెంలో మిగిలిన ప్రపంచ ప్రజలందరి విజ్ఞానంను పెట్టినచో హజ్రత్ ఉమర్ రజి పళ్ళెమే భారముగా ఉంటుంది. అబూ వాయిల్ మరల ఇలా తెలిపారు: నేను ఈ విషయాన్ని ఇబ్రాహీం ముందు ప్రస్తావించగా వారు కూడ దేవుని ప్రమాణం! నిజంగా వారు అలాగే ఉండేవారు అని అన్నారు. అబ్దుల్లాహ్ బిన్ మసూవూద్ రజి అంతకు మించి కూడ ఇలా అన్నారు. అందుకు నేను వారు ఏమిఅన్నారు? అని అడుగగా, వారు హజ్రత్ ఉమర్ రజి మృతి చెందినప్పుడు విజ్ఞానపు 10 భాగాలలో 9 భాగాలు వ్యర్థమైపోయాయని సమాధానం ఇచ్చారు. (ఉసదుల్ ఘాబా ఫి మఅరుఫతుస్సహాబ, సంపుటి 3, పుట 651, ఉమర్ బిన్ ఖత్తాబ్ రజి ప్రచురణ దారుల్ ఫికర్ బెహ్రూత్ 2003).

హజ్రత్ అనస్ రజి ఇలా తెలిపారు. హజ్రత్ ఉమర్ రజి వీరమరణం పొందినప్పుడు హజ్రత్ తల్హా రజి ఇలా అన్నారు. అరబ్‌లోని ప్రతి నగరం, ప్రతి గ్రామంలోని ప్రతి ఇంటికి హజ్రత్ ఉమర్ రజి అమరత్వం వలన చాలా నష్టం వాటిల్లింది. (అత్తబ్ఖాతుల్ కుబ్రా, సంపుటి 3, పుట 285, జికర్ ఇస్తఖ్‌లాఫ్ ఉమర్ రజి, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 1990) అనగా ప్రతి ఒక్కరికి ఎంతగా సహాయం చేసేవారనగా, నిశ్చయముగా వారందరు ప్రభావితులైయ్యారు. నష్టాన్ని చవి చూశారు.

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ సలామ్ రజి హజ్రత్ ఉమర్ రజి జనాజ నమాజ్ తరువాత హజ్రత్ ఉమర్ రజి మంచం వద్ద నిలబడి ఇలా అన్నారు. ఓ ఉమర్ రజి! మీరు ఎంతగొప్ప ఇస్లామీయ సోదరులు. న్యాయం కోసం కఠినముగా, అన్యాసం కోసం పిసినారిగా ఉండేవారు. అభిష్టాన్ని తెలియ పర్చు సమయంలో మీరు ఆనందంగా ఉండేవారు, కోపాన్ని ప్రదర్శించు సమయంలో కోపంగా కనిపించేవారు. చూపులో పవిత్రత, గుణగణాలలో ఔనత్యం గలవారు. అనవసరంగా ఎవరిని పొగిడేవారు కాదు, ఎవరిని గూర్చి చెడుగా మాట్లాడేవారు కాదు. (అత్తబ్ఖాతుల్ కుబ్రా లి ఇబ్నే సఅద్ భాగం 3, పుట 282, ........ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 1990).

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ ఉమర్ రజి మృతిపై హజ్రత్ సయీద్ బిన్ జైద్ రజి బాగా ఏడ్చారు. ఎవరో ఒకరు ఓ అబుల్ అఅవర్! మీరు ఎందుకు ఏడుస్తున్నారు? అని ప్రశ్నించగా, అందుకు వారు నేను ఇస్లాంను గూర్చి బెంగతో ఏడుస్తున్నాను. నిశ్చయముగా హజ్రత్ ఉమర్ రజి మృతి వలన ఇస్లాంలో ప్రళయ దినము వరకు పూడ్చలేని లోటు ఏర్పడింది. ( అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 284, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 1990).

హజ్రత్ ఇబ్నే ఉమర్ రజి ఇలా తెలిపారు: రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో మేము ఇలా అనుకునేవారము. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సమాజంలో హుజూర్ స తరువాత హజ్రత్ అబూబకర్ రజి అందరి కంటే గొప్పవారు. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి, ఆ తరువాత హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హుంలు. (సునన్ అబూ దావూద్, కితాబు సున్నత్ .. హదీస్ 4628).

హజ్రత్ ఉజైఫా రజి ఇలా తెలిపారు: హజ్రత్ ఉమర్ రజి కాలంలో ఇస్లాం ఉదాహరణ ఒక వ్యక్తిని పోలినట్లు ఉండేది. ఏ విధముగానైతే ఒక వ్యక్తి నిరంతరంగా అభివృద్ధి చెందుతూనే ఉంటాడో ఆ విధముగా ఇస్లాం అభివృద్ధి చెందినది. వారు అమరులైనా తరువాత ఆ కాలం వెనుకడు వేసింది. అలా వెనుకడుగు వేస్తూనే పోయింది. (అత్తబ్ఖాతుల్ కుబ్రా సంపుటి 3, పుట 285, .... దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 1990).

హజ్రత్ ఉమర్ రజి భార్యపిల్లలను గూర్చిన ఈ విధముగా పేర్కొనడం జరిగింది. వారు రజి వివిధ సందర్భాలలో 10 వివాహాలు చేసుకున్నారు. వారికి 9 మంది కొడుకులు, 4 కుమార్తెలు ఉన్నారు. వారిలో ఒకరైన హజ్రత్ హఫ్సా రజియల్లాహ్ అన్‌హా ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి సతీమణిగా భాగ్యము పొందారు. హజ్రత్ జైనబ్ బిన్త్ మజ్ఊన్ రజి మొదటి భార్య. వీరు హజ్రత్ ఉస్మాన్ బిన్ మజ్ఊన్ రజి సోదరి. వీరి ద్వారా అబ్దుల్లాహ్, అబ్దుర్రహ్మాన్ అక్బర్, హజ్రత్ హఫ్సా రజిలు జన్మించారు. హజ్రత్ ఉమ్మే కుల్సూమ్ బిన్త్ అలీ బిన్ అబూ తాలిబ్ రెండవ భార్య. వీరి ద్వారా జైద్ అక్బర్ మరియు రుఖియాలు జన్మించారు. ములైక బిన్త్ జర్వాల్ మూడవ భార్య. వీరినే ఉమ్మే కుల్సూమ్ అని కూడ పిలుస్తారు. వీరి ద్వారా జైద్ అస్గర్ మరియు ఉబైదుల్లాహ్‌లు జన్మించారు. ఖురైబ బిన్త్ అబూ ఉమయ్యా మఖ్జుమి నాలుగవ భార్య. ములైక మరియు ఖురైబ ఇరువురు విశ్వసించనందున హజ్రత్ ఉమర్ రజి హిజ్రి 6వ సంవత్సరంలో విడాకులు ఇచ్చారు. హజ్రత్ జమీలా బిన్ సాబిత్ ఐదవ భార్య. వీరి అసలు పేరు ఆసియ కాగా ఆс హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం వారి పేరును మార్చి జమీలా అని నామకరణం చేశారు. వీరు బద్రీ అనుచరులలో ఒకరైన ఆసిమ్ బిన్ సాబిత్ గారి సోదరి. వీరి ద్వారా ఆసిం అనే కుమారుడు జన్మించాడు. లుహయ్యా ద్వారా అబ్దుర్రహ్మాన్ అవ్‌సత్ జన్మించారు. వారి మరొక భార్యను గూర్చి ఈ విధముగా చెప్పుకోవడం జరుగుతుంది. వారి పేరు ఉమ్మేవలద్. అనగా వారు ఒక బానిసరాలు, వారిని హజ్రత్ ఉమర్ రజి వివాహం చేసుకున్నారు. వారికి జన్మించిన సంతానం స్వతంత్రులవుతారు. వీరి మరొక భార్య పేరు కూడ ఉమ్మే వలద్‌యే వారి ద్వారా వీరికి అబ్దుర్రహ్మాన్ అస్గర్ జన్మించాడు. అదే విధముగా హజ్రత్ ఉమ్మే హకీం బిన్త్ హారిస్ ద్వారా వీరి రజికు ఫాతిమా జన్మించింది. ఫుకయ్య ద్వారా జైనబ్ మరియు హజ్రత్ ఆతికా బిన్త్ జైద్ ద్వారాఅయాజ్ అనే సంతాకం కల్గింది. (అల్ ఖులఫా రాషిదీన్, ముహమ్మద్ రజా పుట 100, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2004) ( అల్ ఫారూఖ్ షబ్లీ నుఅమాని పుట 404, ప్రచురణ దారుల్ ఇషాఅత్ కరాచి 1991) ( ఉసదుల్ ఘాబా సంపుటి 7, పుట 53, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ లిబ్నాన్ 2003).

ప్రముఖ విమర్శకుడు ఎడివర్డ్ గబున్ హజ్రత్ ఉమర్ రజిను పొగుడుతూ ఇలా వ్రాసారు: హజ్రత్ ఉమర్ రజి పవిత్రత మరియు విధేయతలో హజ్రత్ అబూబకర్ రజి సత్కార్యముల కంటే తక్కువేమి కావు. వారు రజి జొన్న రొట్టెలను, ఖర్జూర ఫలములను అహారముగా తీసుకునేవారు. మంచినీళ్ళను వారు త్రాగేవారు. వారు చిరిగిన దుస్తువులకు 12 అతుకులు వేసుకున్న స్థితులలో కూడ ప్రజలకు ప్రచారం చేసేవారు. ఈరానీ గవర్నర్ ఈ విజేయుడిని అభినందించడానికి వచ్చినప్పుడు వారిని మస్జిద్ నబ్వీలోని మెట్ల వద్ద ఇతర పేద ముసల్మానులతో పడుకొని ఉండడాన్ని చూశాడు. సంపద పెరుగుతుండేది. స్వతంత్ర ఆలోచనలు ఉన్నందున మరియు ఆధాయ వనరులు పెరిగినందున హజ్రత్ ఉమర్ రజి గతంలో, వారి కాలంలో ఎంతో స్వచ్ఛతతో సేవలందించు సేవకులకు పెంచనులతో కూడ న్యాయబద్ధమైన వ్యవస్థను ఏర్పాటు చేశారరు. కాని తాను మాత్రం పెంచను తీసుకునేవారు కాదు. వారు రజి అబ్బాస్ ( దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పిన్నాన్న) కొరకు అందరి కంటే ముందుగా, వారి అవసరాల నిమిత్తం 25వేల దిర్హములను లేదా వెండి బిల్లలను పెంచనును జారి చేశారు. బదర్ యుద్ధంలో పాల్గొన్న

మహోన్నతులైన అనుచరులలో ప్రతి ఒక్కరికి 5వేల దిర్హములను పెంచనుగా జారి చేశారు. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇతర అనుచరులకు బహుమానంగా సంవత్సరానికి 3వేల వెండి బిల్లలను అనుగ్రహించేవారు.

(ద డిక్లేయిన్ అండ్ ఫాల్ ఆఫ్ దా రోమన్ ఎంపైర్, రచయిత ఎడ్వర్డ్ గిబ్బన్ సంపుటి 3, అధ్యాయం 51 పుట 178 లండన్)

మైకేల్ ఎచ్ హార్ట్ గారు తమ పుస్తకం ద హండ్రెడ్ లో చరిత్రలో 100 ప్రభావశీలుర పేర్లను ప్రస్తావించుతూ మొదటి సంఖ్యలో హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం పేరును ప్రస్తావించారు. ఆ తరువాత 52వ సంఖ్యలో హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు పేరును ప్రస్తావించారు. ఈ రచయిత ఇలా వ్రాసాదు: ఉమర్ బిన్ ఖత్తాబ్ ముసల్మానుల రెండవ ఖలీఫా, బహుశా ముసల్మానులలో అందరికంటే గొప్ప ఖలీఫా. వీరు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గారి యుక్త వయస్సు సన్నిహితులు , హుజూర్ (స) వలే వీరు కూడ మక్కాలోనే జన్మించారు. వారి జన్మించిన సంవత్సరం ఖచ్చితముగా తెలియదు కాని సుమారుగా 586వ సంవత్సరానికి అటు ఇటుగా ఉండవచ్చును. ప్రారంభములో ఉమర్ రజి హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం మరియు హుజూర్ (స) ప్రారంభించిన ధర్మాన్ని కఠినముగా వ్యతిరేకించేవారు. కాని ఊహించని విధముగా హజ్రత్ ఉమర్ రజి ఇస్లాంను స్వీకరించారు. ఆ తరువాత హుజూర్ (స) గారికి ఎంతో బలాన్ని సమకూర్చు సన్నిహితులుగా మారిపోయారు. సేయింట్ పాల్ క్రైస్తవుడు తనను తాను ఇతరులతో పోల్చుకోవడం ఆశ్చర్యంను కల్గిస్తుంది. హజ్రత్ ఉమర్ రజి కూడ అం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిహితులలో ఒకరు. పైగా సలహాదారులు. హజ్రత్ ఉమర్ రజి తమ మరణం వరకు సలహదారులుగానే కొనసాగారు.

632వ సం॥లో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తమ ప్రతినిధిని ప్రకటించకుండానే మృతి చెందారు. ఉమర్ రజి వెంటనే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యంత సన్నిహితులైన మరియు వారి మామగారైన అబూబకర్ రజిను ఖలీఫాగా ప్రకటిస్తూ బలపరిచారు. తద్వారా అధికారయత్నలాన్ని తప్పిపోయాయి. ఈ రచయితన తన శైలీలో వ్రాస్తున్నాడు. అనుచరులు ఏవిధముగా ఏకమై వారిని ఖలీఫాగా ఎన్నుకున్నారో ఆ విషయాన్ని అంగీకరించడం లేదు. మొత్తానికి అతడు మాత్రం ప్రాపంచిక కోణంలోనే చూస్తున్నాడు. మరల ఇలా వ్రాసాదు: హుజూర్ (స) మామగారి బైఅత్ చేశారు. ఫలితముగా అధికారయత్నం తప్పిపోయింది. ఫలితముగా హజ్రత్ అబూబకర్ రజి ముసల్మానులకు మొదటి ఖలీఫాగా కొనసాగారు. అనగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరాధికారిగా. అబూబకర్ రజి విజయవంతమైన ఒక మార్గదర్శకులు. కాని వారు కేవలం 2 సంవత్సరాలు మాత్రమే ఖలీఫాగా కొనసాగు భాగ్యాన్ని పొందారు. ఆ తరువాత మృతి చెందారు. కాని వారు తమ ఉత్తరాధికారిగా ఉమర్ రజిను ప్రత్యేకముగా నియమించారు. ఉమర్ రజి కూడ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారికి మామగారే అవుతారు. కావున ఈ సారి కూడ అధికారయత్నం తప్పిపోయింది. ఈ రచయిత ఒకవైపు ఈ ప్రక్రియకు ప్రాపంచికతను అంటగట్టాలని చూశాడు. మరోవైపు పొగుడుతూనే ఉన్నాడు. ఉమర్ 634వ సం॥లో ఖలీఫాగా బాధ్యతలు చేపట్టి 644వ సం॥ వరకు కొనసాగారు. వారిని ఒక ఫారసీ బానిస మదీనా నగరంలో హతమార్చి అమరుడిని చేశాడు. తీవ్ర ప్రాణాపాయ స్థితిలో ఉన్నటు వంటి ఉమర్ రజి 6గురు సభ్యులు గల ఒక కమిటిని ఏర్పాటు చేశారు. ఆ కమిటి తరువాత ఖలీఫాను ఎన్నుకొంటుందని తెలిపారు. అలా మరోసారి కూడ అధికారయత్నంను తప్పించినట్లైనది. ఆ కమిటి ఉస్మాన్ రజిను మూడవ ఖలీఫాగా ఎన్నుకున్నారు. వారు 644 నుండి 656 వరకు ఖలీఫాగా కొనసాగారు.

మరల అతడు ఈ విధముగా వ్రాసాదు: హజ్రత్ ఉమర్ రజి 10 సంవత్సరాల ఖిలాఫత్ కాలంలోనే అరబ్ ప్రజలు అత్యంత ప్రాధాన్యమైన రాజ్యాలపై విజయాలను సాధించారు. వారి ఖిలాఫత్ యొక్క కొద్ది కాలంలోనే అరబ్ సైన్యం సిరియా, ఫలస్తీన్‌పై ప్రతిదాడులు చేశారు. ఆ కాలంలో ఈ రెండు రాజ్యాలు బాజ్‌నతీని సామ్రాజ్యంలోని భాగాలే. యర్మూక్ యుద్ధం 636వ సం॥లో జరుగగా అరబ్‌లు బాజ్‌నతీని సైన్యంపై ఎంత గొప్ప విజయాన్ని సాధించారనగా వారి నడుములే విరిగిపోయాయి. ఆ సంవత్సరమే దిమష్కన్‌ను జయించారు. ఆ తరువాత 2 సం॥లకు యురోషలియంను జయించారు. 641వ సం॥ వరకు అరబ్‌లు ఫలస్తీన్ మరియు సిరియా దేశాలను పూర్తి స్థాయిలో జయించారు. ఆపై నేటి కాలపు టర్కీలోకి కూడ ప్రవేశించారు. 639వ సం॥లో అరబ్ సైన్యం ఈజిప్ట్ దేశంలోకి కూడ ప్రవేశించినది. ఈ దేశం కూడ బాజ్‌నతీని సామ్రాజ్యంలోని ఒక భాగమే. 3 సం॥ల వ్యవధిలోనే అరబ్‌లు ఈజిప్ట్ రాజ్యాన్ని పూర్తిస్థాయిలో జయించారు. ఇరాక్ పై కూడ అరబ్‌లు యుద్ధం చేశారు. ఆ కాలంలో ఫారసీయులకు చెందిన సాసానీయులు ఇరాక్‌ను పాలిస్తున్నారు. హజ్రత్ ఉమర్ రజి ఖలీఫాగా బాధ్యతలు చేపట్టక ముందునుంచే సాసానీయులు ఇరాక్‌ను పాలిస్తున్నారు. 637వ సం॥లో ముస్లిం అరబ్‌లు క్రైస్తవ అరబ్‌లతో ఖాదిసియా ప్రాంతంలో యుద్ధం చేశారు.ఆ విజయం కూడ హజ్రత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలోనే లభించినది. 641వ సం॥లో ఇరాక్ దేశమంతటిని అరబ్‌లు జయించారు. ఇంతటితోనే ఆగకుండా అరబ్‌లు ఈరాన్‌పై కూడ యుద్ధాన్ని ప్రకటించారు. మొత్తానికి 642వ సం॥లో వారు చివరిసారిగా సాసాని చక్రవర్తి సైన్యాన్ని చాలా ఘోరముగా ఓడించారు.

హజ్రత్ ఉమర్ రజి మృతి చెందునాటికి అనగా 644వ సం॥ వరకు పశ్చిమ ఈరాన్‌లోని అధిక భాగం ముసల్మానుల ఆధీనంలోకి వచ్చింది. హజ్రత్ ఉమర్ రజి మరణం వలన అరబ్ సైన్యం ఏ మాత్రం ఉత్సాహంను కోల్పోలేదు. తూర్పు దిశలో అరబ్ సైన్యం చాలా త్వరగా ఫారిస్ రాజ్యాని జయించినది. పశ్చిమ దిశలో ఉత్తర ఆఫ్రికాలో కూడ ప్రవేశించారు. మరల ఇలా వ్రాసారు: హజ్రత్ ఉమర్ రజి ఏ స్థాయి మేరకు విజయాలను సాధించారో ఆ స్థాయి మేరకు కూడ వారి విజయాల వెనుక ఉన్నటు వంటి కార్యాచరణ కూడ ప్రధానమైనదే. ఈరాన్ ప్రజలు ఇస్లాంను స్వీకరించినప్పటికి చివరికి వారు అరబ్ పాలన నుండి స్వతంత్రమును పొందారు. కాని సిరియా, ఇరాక్, ఈజిప్ట్‌లు అలా పొందలేక పోయాయి. వారందరు అరబ్ ఆచారవ్యవహారాలను అలవర్చుకున్నారు. నేటికి వారి పరిస్థితి ఆ విధముగానే ఉన్నది. మరల ఇలా వ్రాసాదు: ఉమర్ రజి ఫాలసీలను తయారు చేశారనడంలో ఎలాంటి సందేహం లేదు. అది కూడ వారి సైన్యం జయించిన ప్రాంతాలను కలిపి ఒక గొప్ప సామ్రాజ్యాన్ని ఏర్పాటు చేయడానికి మాత్రమే. వారు జయించిన ప్రాంతాలలో అరబ్ సైనికులు ఒక ప్రత్యేక స్థానాన్ని కల్పించాలని ఉమర్ రజి నిశ్చయించుకున్నారు. ఆయా ప్రాంతాలలో అక్కడి ప్రాంతీయ ప్రజానీకంతో వేరుగా ఉండేందుకు వేరుగా పటాలములను ఏర్పాటు చేయించారు. ప్రజలు అరబ్‌కు చెందిన ముసల్మాను అధికారులకు కేవలం జిజియా చెల్లించినచో సరిపోయేది. ఫలితముగా వారికి పూర్తి స్థాయిలో శాంతి బధ్రతలు కల్పించబడేవి. అంతకు మించి వారిపై మరేలాంటి బాధ్యతలు ఉండేవి కావు. ప్రత్యేకించి అక్కడి ప్రజలను ఇస్లాం స్వీకరించమని అధికారులు బలవంతం చేసేవారు కాదు. పైన పేర్కొనబడిన ఆంశం ద్వారా తెలియునదేమనగా, క్రైస్తవులు చేసిన పవిత్ర యుద్ధాలకంటే అరబ్‌లు చేసిన యుద్ధాలు ఎక్కువగా జాతీయతను చాటుకున్నాయి. అంతమాత్రమున వారు మతసిద్ధాంతాలను వీడుకోలేదు. ఉమర్ రజి విజయాలు ఖచ్చితముగా ప్రభావవంతమైనవే. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత ఇస్లాంను వ్యాపింప జేసినవారిలో వీరే ప్రముఖ పాత్రను పోషించారు. వారి త్వరితగతి విజయాలు లేకుండా నేడు వ్యాపించిన మేరకు ఇస్లాం వ్యాపించడం చాలా కష్టతరమయ్యేది. అన్నింటికన్న ముఖ్యమైన విషయమేమనగా హజ్రత్ ఉమర్ రజి కాలంలో జయించిన ప్రాంతాలన్ని నేడు అరబ్ దేశంలోనే లీనమై ఉన్నాయి. నిస్సందేహంగా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అందరి కంటే ఎక్కువ యుద్ధనైపుణ్యం

గలవారే. వారికే ఈ అభివృద్ధి యొక్క ఘనత దక్కుతుంది. కాని ఈ అభివృద్ధి హజ్రత్ ఉమర్ రజి పాత్రను ప్రక్కన పెట్టడం కూడ చాలా పెద్ద పొరపాటు అవుతుంది. ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అనుచరణలో ఉండడం వలన వారికి ఈ స్థాయి మేరలో కొన్ని లభించాయి. కాని పూర్తి స్థాయిలో మరియు అధికముగా ఉమర్ రజి నాయకత్వంలోనే అసాధారణమైన విజయాలు లభించాయి. మరల ఇలా వ్రాసాదు: బహుశా ఆశ్చర్యకరమైన విషయమేమనగా, ఉమర్ రజి ను గూర్చి పాశ్చాత్యా దేశాలకు తెలియకున్న కూడ ఆయా ప్రజలు చార్లేమన్ మరియు జోలీసీజ్ వంటి ప్రముఖ వ్యక్తుల కంటే ఎంతో గొప్ప వైభవాన్ని ఉమర్‌కు కల్పించారు. చార్లేమన్, జోలీసీజ్ వంటి వారి విజయాల ముందు ఉమర్ రజి కాలంలో అరబ్‌లు సాధించిన విజయాలు అన్యులైనను, కాలరీత్యా చాలా ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

మరొక ప్రొఫేసర్ ఫిలప్ కే హిట్టి తన పుస్తకం హిస్ట్రి ఆఫ్ అరబ్‌లో ఈ విధముగా వ్రాసారు: సాధారణజీవితం, పొదుపుతత్వం, హుజూర్ సల్లల్లాహు అలైహి వసల్లం నుండి శుభములు పొందిన, సామర్థ్యవంతమైన ఉత్తరాధికారి ఉమర్ రజి. ఉన్నత ఆశయాలు, శారీరక దృఢత్వంగలవారు, తలపై వెంట్రుకలు తక్కువ ఉన్నవారు. వారు ఖిలాఫత్ బాధ్యతలు నిర్వహించిన తరువాత తమ దినసరి ఖర్చుల కోసం కొంత సమయం వ్యాపారం చేసేవారు. వారు తమ జీవితమంతయు ఒక మహోన్నత బాటసారి వలే ఎంతో నిరాడంబరముగా జీవించారు. నిజానికి ఉమర్‌ను చూసినచో ముస్లిం కథనాల ప్రకారం ఇస్లాంలో ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తరువాత అందరి కంటే గొప్పగా వారి పేరును ఉచ్చరించబడుతుందని తెలుస్తుంది. ముసల్మానులు చరిత్ర కారులు వారి ధార్మికత, న్యాయబద్ధత, నిరాడంబరతలను ఒక ఉదాహరణగా పేర్కొంటారు. అదే విధముగా ఒక ఖలీఫాలో ఎలాంటి లక్షణాలు ఉండాలో అట్టి లక్షణాలకు కూడ వారిని ఉదాహరణగానే పేర్కొంటారు. మరల ఇలా వ్రాసాదు: వారి ఉన్నతమైన వ్యక్తిత్వంను సత్తువ కల్గిన ప్రతి ఉత్తరాధికారికి ఆదర్శముగా పేర్కొంటారు. వారికి కేవలం ఒక చొక్కా, ఒక షేర్వాని మాత్రమే ఉండేదని చెప్పుకుంటారు. ఆ రెండిపై కూడ అతుకులు స్పష్టముగా కనిపించేవి. వారు ఖర్జూరపు ఆకులను పరుపుగా చేసుకొని పడుకునేవారు. వారికి విశ్వాస పటిష్టత, న్యాయబద్ధత, అరబ్ మరియు ఇస్లాంయొక్క ప్రగతి మరియు శాంతిసామరస్యలు కాకుండా మరే విధమైన చింతన ఉండేది కాదు.

(హిస్ట్రి ఆఫ్ ది అరబ్ రచయిత ఫిలప్ కే హిట్టి ఎడిషన్ 10, పుట 175, లండన్ 1989).

ఈ ప్రస్తావన ఇక ముందు కూడ కొనసాగుతుంది. ఇన్షా అల్లాహ్, తరువాత ప్రస్తావించెదను.

ఇప్పుడు నేను కొంత మంది మృతులు మరియు వారి జనాజ నమాజ్‌లను గూర్చి తెలియపర్చుతాను. వీరిలో మొదటి వారు రాకుమారి ఆసిఫా మసూవూద భేగం గారిది. వీరు హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ గారి కుమారుడైన డాక్టర్ మిర్జా ముభష్షిర్ అహ్మద్ గారి శ్రీమతి. కొన్ని రోజుల క్రితం వీరు 92 సంవత్సరాల వయస్సులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. మృతురాలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి కుమర్తె హజ్రత్ నవాబ్ ముబారక భేగం రజి మరియు హజ్రత్ నవాబ్ ముహమ్మద్ అలీ ఖాన్ రజి దంపతుల చిన్న కుమార్తె. హజ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజియల్లాహ్ అన్‌హు గారి కోడలు. అల్లాహ్ అనుగ్రహం వలన వారు వసియ్యత్ చేశారు. వారి జ్ఞాపకార్థం ఒక కుమారుడు, నలుగురు కుమార్తెలు ఉన్నారు. వారి కుమారుడు తారీఖ్ అక్బర్ గారు ఇలా తెలిపారు: తల్లిగారు ఎల్లప్పుడు జమాఅత్ మరియు ఖలీఫా పట్ల విధేయతను కల్గియుండే వారు. ఎల్లప్పుడు జమాఅత్‌కు సేవచేయాలనే ప్రయత్నంతో ఉండేవారు. అదే విధముగా తమ వసియ్యత్ హక్కును కూడ నెరవేర్చాలని ఎల్లవేలల ప్రయత్నించే వారు. వారు తమజీవితంలోనే తమ ఆస్థిభాగంను చెల్లించారు. ప్రతి సంవత్సరం మృతుల తరుపున కూడ చందా చెల్లించేవారు. పేదవారికి విశాల హృదయంతో సహాయం చేసేవారు. సేవకులను గూర్చి వీరు కూడ మీ సోదరసోదరీమణుల వలే చూడమని పదే పదే తెలిపేవారు. బంధుత్వాన్ని నిలబెట్టుకోవదానికి ఎల్లప్పుడు ప్రయత్నించేవారు. ఏ బంధువుకూడ ఎలాంటి బాధ కలుగకూడదని ప్రయత్నించేవారు. క్రమం తప్పకుండా నమాజ్‌ను సలుపేవారు. దేవుని హక్కులను, దాసుల హక్కులను చెల్లించేవారు.

వారి కోడలు నయీమా గారు ఈ విధముగా వ్రాసారు: అమెరికాలో మా ఇంటి నిర్మాణం పూర్తి అయినా తరుణంలో ఆ ఇంట్లోకి సామాన్లు తీసుకవచ్చి , గృహ ప్రవేశం చేయడానికి ముందుగా ప్రతి గదిలోని ప్రతి మూలకు నవాఫిల్ నమాజ్‌లు చదవమని తెలిపారు. మరల ఇలా వ్రాసారు. మా తల్లిగారి మరణం తరువాత వారు నాతో ఒక మీదట నీవు తల్లిలేని పిల్లగా ఎన్నడు ఆలోచించకుము నేను కూడ నీకు తల్లినే అని నచ్చజెప్పారు. నిజానికి కూడ వారి ప్రేమానుభూతులు మరియు దుఆలో నిండిన వ్యక్తిత్వం వారి స్వంత కుమార్తేల కన్న ఎక్కువ ప్రేమను కురిపించారు. అదే విధముగా ఖిలాఫత్‌తో ఎన్నడు కూడ అనుబంధమును కోల్పోకూడదని నచ్చజెప్పేవారు. వీరితో నాకు అనేక బంధువరుసలు గలవు. వీరు మా బాపమ్మ గారి రెండవ తల్లి కూతురు. ఈ కారణం గా బాపమ్మ కూడ అవుతుంది. మరోవైపు పినమ్మ కూడ అవుతుంది. ఆపై అత్తగారుకూడ. అయినా కూడ ఆ బంధువుత్వాలన్ని ప్రక్కన పెట్టి కేవలం ఖలీఫాగారి అనుసరణలో ఉండాలని చెబుతుండేవారు. కేవలం మాటలకే పరిమితం కాకుండా నిజజీవితంలో కూడ ఖిలాఫత్‌తో అనుబంధాన్ని, ఆప్యాయతను పెంచుకున్నారు. పదే పదే దానధర్మాలు చేసేవారు. తమ పూర్వీకుల పేరుమీద, ఉపాధ్యాయుల పేరుమీద, చివరికి ఖాదియాన్ పనిచేసిన వారి సేవకుల పేరుమీద కూడ తహ్‌రీకే జదీద్ చందా చెల్లించేవారు. సేవకులలో ఎవరైన పనిని విడిచిపెట్టుచున్నచో వారికి చాలా పెద్ద మొత్తంలో నగదు ఇచ్చి సాగనంపేవారు. అంతేగాకా ఏదైన పొరపాటు జరిగినచో క్షమించుమని కూడ అడిగేవారు.

వారి మరొక కుమార్తే షాహిదా గారు ఈ విధముగా వ్రాసారు: బాల్యం నుండే మా తల్లిగారు మాకు అల్లాహ్ తాలాను గూర్చి పరిచయం చేశారు. బూట్లకు కట్టుకునే దారాలు కావలసిన కూడ అల్లాహ్‌నే అడుగుము అని నచ్చజెప్పేవారు. దుఆలు అధికముగా చేయాలని, ఖిలాఫత్‌ను గౌరవించాలని, పదే పదే చెప్పేవారు. ఖిలాఫత్ ఎన్నిక సమయం వచ్చినప్పుడు ఖలీఫాగా ఎవరు ఎన్నుకోబడిన కూడ వారిపట్ల పూర్తి వినయ విధేయలతో నడుచుకోవాలని సూచించేవారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి పచ్చని చెట్టుకొమ్మగా మారుము అని, ఇతరులెవరికి కూడ తప్పటడుగులకు కారకులు కాకూడదని నచ్చజెప్పేవారు.

మరల వారి మరొక కుమార్తే నుస్రత్ జహాం ఇలా వ్రాసారు: మా బాల్యం నుండే మా క్రమ శిక్షణ పట్ల చాలా ప్రత్యేక శ్రద్ధను కనబర్చేవారు. పవిత్ర ఖుర్‌ఆన్‌ను పారాయణం చేస్తున్నప్పుడు ఏదో ఒక సూక్తి వద్ద ఆపి దాని అర్థాన్ని గాని, మరేదైన హితోపదేశం గాని చేసేవారు. ఈ విధముగా

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)

కూడ మహాత్ములను గుర్తుచేసుకునేవారు. ఎంతో అమూల్యమైన, గుణపాఠంను నేర్పునట్టి ఎన్నో కథలను పదే పదే మాకు వినిపించేవారు.

లాహొర్ జిల్లా సదర్ లజ్నా ఫౌజియా షమీమ్ గారు ఈ విధముగా తెలిపారు. వీరు హజ్రత్ నవాబ్ అమతుల్ హఫీజ్ భేగం గారి కుమార్తే. మృతురాలు అసాధారణ సామర్థం గల మహిళాసభ్యురాలు. వారికి ఎప్పుడు చందాను గూర్చి ప్రోత్సహించిన కూడ మనస్పూర్తిగా పెద్ద మొత్తంలో చందాను చెల్లించేవారు. అప్పుడప్పుడు మాట ద్వారా అప్పుడప్పుడు చిట్టీపై వ్రాసి చందా వాగ్దానం చేసేవారు. తమ వ్యక్తి గత జీవితంలో ఎంతో సాధారణముగా ఒక విధముగా చెప్పదలచినచో పిసినారిగా వ్యవహరించేవారు. కాని నిరాడంబరతను వీడేవారు కాదు. దాన ధర్మాలు విచ్చలవిడిగా చేసేవారు. మరల ఇలా తెలిపారు. ఒకసారి మా ప్రాంతంలో మస్జిద్ నిర్మాణంను గూర్చి తెలుపగా, చాలా పెద్ద మొత్తంలో అక్షరాలలో చెప్పదలచినచో ఒక కోటి రూపాయలను పంపించారు.

మరల వారి మనుమరాలు రాజియా ఇలా తెలిపారు: బాల్యం నుండే మాకు చాలా మంచి విషయాలను, సూచనలను చేస్తువచ్చారు. బాల్యం నుండే పుణ్యస్వభావం లభించుటకు దుఆలు చేయమని ప్రోత్సహించేవారు. మంచి భర్త కొరకు కూడ దుఆలు చేయమని తెలిపేవారు. బాల్యం సిగ్గువేసేది. అందుకు దేవుని ముందు సిగ్గు పడకూడదు. మనస్పూర్తిగా అన్ని కోరుకోవలెను అని అనేవారు. ధార్మిక గ్రంథాలను క్రమం తప్పకుండా పఠించేవారు. ప్రయాణంలో ఎక్కువగా దుఆలు చేస్తుండేవారు, దుఆలతో కూడిన పద్యాలను చదివేవారు. అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, వారితో కరుణాదృక్పథంతో వ్యవహరించు గాకా!. వారి సంతానానికి, వారి రాబోవు వారసులను వారి అడుగుజాడలో నడిపించును గాకా!. ఆమీన్.

రెండవ ప్రస్తావన ఖజకిస్తాన్‌కు చెందిన మాజి అమీరే జమాఅత్ రూలాన్ సాసన్ బాఆయిఫ్ గారి శ్రీమతి కలారా ఆపా గారిది. వీరు క్రితం మాసం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజీవూన్. ఖజకిస్తాన్ ముబల్లిఘ్ అతా ఉర్రబ్ చీమా గారు ఈ విధముగా వ్రాసారు: మృతురాలు 94-95 మధ్య కాలంలో బైఅత్ చేయు భాగ్యమును పొందారు. ఖజకిస్తాన్‌లోనే ఒక ప్రముఖ కుటుంబానికి చెందినవారు. వీరి భర్త రూలాన్ సాసాన్ బాఆయిఫ్ గారు ఖజకిస్తాన్ జమాఅత్‌కు మొదటి అమీర్‌లు. పైగా రాష్ట్రపతికి అడ్వేజర్ గా కూడ కొనసాగారు. అన్నింటిని మించి ఖజాక్ భాషలో చాలా బాగా పాండిత్యం తెలిసిన వారు. కలారా గారు కూడ చాలా మంచి అనువాదికురాలు, రచయిత కూడ. ఖజకిస్తాన్‌లో జమాఅత్ స్థాపనలో కలారా గారు మరియు వారి భర్త రూలాన్ గార్ల పాత్ర చాలా ముఖ్యమైనది. కలారా గారు పవిత్ర ఖుర్ఆన్‌ను ఖజాక్ భాషలో అనువాదించారు. ప్రస్తుతం ప్రచురించబడలేదు. తద్వారా వారికి జమాఅత్ పట్ల ఎంతటి ప్రేమాభిమానాలు ఉన్నాయో , వారు ఖజకిస్తాన్‌లో జమాఅత్ పెరుగుతూ, వ్యాపిస్తూ ఉండడాన్ని చూడాలని ఏ విధముగా తపన పడేవారో బహిర్గతమవుతుంది. అందుకు కోసం వారు సాధ్యమైనంత మేరకు కృషి చేశారు. ప్రాంతీయా ముల్లాలు వ్యతరేకభావంతో వీరు అహ్మదీయులని, ఖజకిస్తాన్‌లో అహ్మదీయ్యత్‌ను వీరే తీసుకవచ్చారని వీరిని, వీరిని కుటుంబాన్ని గూర్చి తమ తమ ప్రసంగాలలో తెలుపేవారు. మృతురాలు కలారా గారి కుమార్తే మర్‌హబా అసాసీన్ బాయో గారు ఈ విధముగా వ్రాసారు: వారు చాలా మంచి అనువాదికురాలు. విశాల దృక్పథం, పటిష్ట స్వభావం గల వ్యక్తురాలు. ఎంతో స్వచ్ఛతతో, కాంతివంతురాలుగా మెరిసేవారు. 95లో లండన్‌లో ఏర్పాటు చేసిన ఖజకిస్తాన్ పాత్రికేయుల ప్రధాన కేంద్ర స్థాపకులలో ఒక సభ్యురాలు. వారు లండన్‌లోనే ఖజకిస్తాన్ పేరుపై ఒక పుస్తకాన్ని వ్రాసారు. ఆ సమయంలో వారు జమాఅత్‌కు పరిచయం అయ్యారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహ్‌రాబేహ్ రహ్మ చేతులపై బైఅత్ చేయు భాగ్యాన్ని పొందారు. వారు ఇలా వ్రాసారు: వారే కేవలం పిల్లలకు తల్లి మాత్రమే కాదు. వారి వద్ద పని చేసేవారికి, వారికి సహకరించే వారికి, చర్చసమావేశాలు జరిపేవారికి కూడ ఒక తల్లి స్థానంను కల్గియుండేవారు.

నూరమ్ తాయిబేయిక్ గారు ఈ విధముగా వ్రాసారు: జమాఅత్‌కు చెందిన యువకులందరికి మరియు సాధారణముగా ఖజకిస్తాన్ జమాఅత్ సభ్యులందరికి ఒక తల్లిగా నడుచుకునేవారు. మరల ఇలా వ్రాసారు: నేను ఈ 10 సంవత్సరాల మధ్య కాలంలో ప్రత్యేకించి ప్రారంభపు 3 సంవత్సరాల కాలంలో కలారా గారు ఎంతో ఉత్సాహాంగా మరికొన్ని సందర్భాలలో ఒక పర్వతము వలె నిలబడి జమాఅత్ పట్ల గల వ్యతిరేకతలను అధిగమిస్తూ జమాఅత్ సేవలో ఎల్లప్పుడు ముందుండేవారు. వయస్సు రీత్యా, అనారోగ్య రీత్య, ఇతర కారణాల వలన, పుస్తకాల రచనల పరంగా తరువాత కాలంలో బిజీగా ఉండేవారు. అయినా కూడ ఎల్లప్పుడు ఎక్కువగా జమాఅత్ సేవలే చేయాలని మనస్సులో భావించేవారు. ఖిలాఫత్ మరియు జమాఅత్ పట్ల ఎల్లప్పుడు స్వచ్ఛతతో ఉండేవారు.

మరల ఇలా వ్రాసారు: రూలాన్ గారు మరియు కలారా గార్లను చాలా కాలం వరకు మాతృదేశభక్తి మరియు దేశ, జాతి ఉన్నత ప్రగతికి చాలా గొప్ప ఆదర్శవంతులుగా గుర్తించేవారు. రూలాన్ సాహెబ్ గారి విజయాల వెనకాల కాలారా గారి కృషి చాలా ఉండేది. వీరు జమాఅత్ అహ్మదియ్య ఖజకిస్తాన్ కోసం కేవలం ఒక సదర్ లజ్నాగానే కాకుండా ఖజకిస్తాన్ జమాఅత్ మొత్తానికి మొట్టమొదటి ఉపాధ్యాయురాలి స్థానంలో ఉండేవారు. మరల ఇలా వ్రాసారు: నాకు బాగా గుర్తున్న విషయమేమనగా, 96-99 వరకు ఆ తరువాత కూడ వారు ఎంతో గొప్పగా జమాఅత్ సభ్యులకు మిషన్ హౌజ్‌లో వారంతర తరగతులను నిర్వహించేవారు. ఈ తరగతులలో మహిళలు తప్పకుండా పాల్గొనేవారు. ఈ తరగతులలో మహిళలు మురబ్బిగారిని ప్రశ్నలు కూడ అడిగేవారు, వారి ప్రశ్నలకు అనుగుణముగా వారికి సమాధానాలు ఇచ్చేవారు. మరల వారు ఇలా వ్రాసారు: కలారా గారు జమాఅత్ లెటరెచర్‌ను ఇతరులు చేయలేనంత మంచిగా అనువాదించారు. కలారా గారు అహ్మదీయ మహోన్నతులలో చాలా గొప్ప అహ్మదీయురాలు. జమాఅత్ నవయువకుల కొరకు వారు ఒక ఆధ్యాత్మిక శక్తిగా నిలిచారు. వారిలో జమాఅత్ వ్యవస్థలు అనగా స్వచ్ఛమైన ఇస్లాం యొక్క నిజమైన స్పూర్తి కనిపించేది. కష్టకాలంలో కూడ ఎన్నడు కుంగిపోలేదు. ఎల్లప్పుడు స్వయముగా వారు మరియు ఇతరులను విజయ పంథానే నడిపించేవారు. అల్లాహ్ తాలా వారిని కనికరించుగాకా!, వారి స్థాయిని పెంచుగాకా!, ఖజకిస్తాన్ జమాఅత్ కొరకు వారు చేసిన ప్రయత్నాలన్ని ఫలింపజేయుగాకా!, వారి దుఆలను కూడ ఆమోదించుగాకా!.

తదుపరి ప్రస్తావన వింగ్ కమాండర్ అబ్దుర్రషీద్ గారిది. వీరు గత మాసంలో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేశారు. వారి కుమారుడు ఫారూఖ్ గారు ఇలా తెలిపారు. వారి తండ్రి గారి పూర్తి పేరు బాబూ షేక్ అబ్దుల్ అజీజ్ . వీరు సెక్రటరీ మజ్లిస్ కార్‌పర్దాజ్ గా ఉండేవారు. వీరి పెదనాన్న ఫర్జంద్ అలీ ఖాన్ గారిని హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ అన్‌హు గారు లాహోర్ జమాఅత్‌కు మొదటి అమీర్‌గా నియమించారు.


| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది.అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వానరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాన రహితులై, విశ్వానరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి నరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)*

ఇది జమాఅత్ చరిత్రలోనే మొదటి ఘట్టం. వీరి తండ్రి గారు యుక్త వయస్సులోనే హజ్రత్ ముస్లేహ్ మౌవూద్ రజియల్లాహ్ తాలా అన్‌హు చేతులపై బైఅత్ చేశారు. తన తండ్రిని గూర్చి ఈ విధముగా తెలిపారు: రషీద్ గారు వారి తల్లిదండ్రులకు ఒక్కగానొక్క కుమారుడు. రషీద్ గారి తండ్రికి ముందుగా వివాహం జరిగింది. కాని వారు జమాఅత్‌ను స్వీకరించడం వలన వారి మొదటి భార్య తన ఇద్దరు కుమార్తేలను తీసుకొని వెళ్ళిపోయింది. ఆ తరువాత వీరు రెండవ వివాహం చేసుకున్నారు. ఫలితముగా రషీద్ గారు జన్మించారు. కాని తల్లిదండ్రుల మాటను జవదాటేవారు కాదు. ఎల్లప్పుడు వారికి సేవలు చేసుకునేవారు. వారు చెప్పిన మాటను తూచ తప్పకుండా పాటించేవారు. దేశ విభజన వరకు మా తండ్రిగారు ఖాదియాన్‌లోనే విద్యనభ్యసించారు. దేశ విభజన సమయంలో వారు కూడ ఇతర బృందసభ్యుల వలే ఖాదియాన్ నుండి లాహోర్‌కు చేరుకున్నారు. ఆ తరువాత కొంత మంది కుటుంబ సభ్యులతో కలసి తన తల్లిదండ్రులను కూడ తోడుగా తీసుకెళ్ళి రబ్వాలో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. 54 వరకు వారు ఏయిర్ ఫోర్స్‌లో కమిషన్ ను సాధించారు. వివిధ ఏయిర్ బస్సులలో నియమించబడ్డారు. వారుఎక్కడ పని చేసిన జమాఅత్‌ను గూర్చి విచ్చలవిడిగా ప్రచారం చేసేవారు. లిబియాలో కూడ కొంత కాలం వారు డిప్యుటెషన్ క్రింద పాకిస్తాన్ ప్రభుత్వం తరుపున బాధ్యతలు నిర్వహించారు. వారి ఫైల్ పై ఇతడు ఖాదియానీ అని వ్రాసి ఉన్నప్పటికి చట్ట నిబంధనల మేరకు వీరికి అనుమతి లేనప్పటికి కూడ ఉన్నత అధికారులు వీరిని ఇలాంటి అధికారి మాకు మరెవరు కూడ కనిపించడం లేదని లిబియాకు పంపించారు. మా తండ్రిగారు నాకు ఒక విషయాన్ని తెలిపారు. ఒకసారి పాకిస్తాన్‌లోనే లిబియా రాయబారిని కలిసారు. వారు ఆఫీస్‌లోకి ప్రవేశించగానే వారికి జమాఅత్‌కు వ్యతిరేకముగా తయారు చేయబడిన అరబి పాంప్లెట్స్‌ను ఒక వైపు అమర్చినట్లు కనిపించింది. ఆ సమయంలో వారు (రషీద్) గారు ఎంతో ధైర్యంలో ఆ రాయబారిని ఇవన్నియు ఇక్కడ ఎందుకు పెట్టారు? అని అడిగారు. అందుకు ఆ రాయబారి ఇవన్నియు పనికిరానివి. వీటినిగూర్చి చింతించకండి అని సమాధానం ఇచ్చారు. ఇవి జియాఉల్ హఖ్ ప్రభుత్వం తరుపున ప్రచురించి మాకు పంపారు. వీటిని మా దేశంలో పంచిపెట్టాలని, అదే విధముగా అన్ని అరబ్ దేశాల రాయబారి కార్యాలయాలకు కూడ వీటిని పంపించారు. మరల ఇలా తెలిపారు: 1982లో వారి ఒక నివేధికను అనుసరించి హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ స్పేయిన్ పర్యటనకు వెళ్ళారు. ఆ సమయంలో అక్కడే హజ్రత్ ఖలీఫతుల్ మసీహుర్రాబేహ్ రహ్మ గారు స్వయముగా తమ చేతులతో ఒక లేఖ వ్రాసి పంపారు. ఆ లేఖలో వారిని లిబియాకు అమీర్ గా నియమిస్తున్నట్లు గలదు. అలా వారు లిబియాకు మొట్ట మొదటి అమీర్‌గా కొనసాగారు. నమాజ్‌లను క్రమం తప్పకుండా చదవడం ఒక విశ్వాసి లక్షణం. వీటితోపాటు ఖుర్‌ఆన్ కరీంను పారయణం చేయడం, చందాలను క్రమం తప్పకుండా చెల్లించడం కూడ చేసేవారు. మరణించడానికి ముందే వారు తమ ఆధాయ భాగంను చెల్లించారు. వఖ్ఫేజదీద్, తహ్‌రీకే జదీద్ చందాలను తమవే గాకుండా తమ పూర్వికుల పేరు మీద కూడ చెల్లించేవారు. హజ్రత్ ఖలీఫతుల్ మసీహుస్సాని రజి గారి ఒక హితబోదను వారి కుమారుడికి కూడ తెలిపారు. వారి కుమారుడు ఇలా వ్రాసాడు. రబ్వా ప్రారంభ రోజులలో ఏదో ఒక సందర్భములో ఖలీఫతుల్ మసీహుస్సాని రజియల్లాహ్ తాలా అన్‌హు గారు వారిని పిలిపించారు. ఎండాకాలం. అబ్బాజాన్ గదిలోకి వెళ్ళేసరికి హుజూర్ రజి నేలమీద చాప పై పడుకున్నారు. హుజూర్ లేవగానే వారి వీపు భాగంలో చాప గుర్తులు కనిపించ సాగాయి. ఈ విషయాల ద్వారా కూడ మాకు బాల్యం నుండి ఖిలాఫత్ పట్ల ప్రేమాభిమానాలు, విధేయత భావాలు ఏర్పడ్డాయి. మేము కూడ ప్రభావితులం అయ్యాము.

1984లో ఏయిర్ ఫోర్స్ నుండి స్క్వాడ్రన్ నాయకుడిగా పదవి విరమణ పొందారు. ఆ తరువాత రబ్వాలో స్థిర నివాసంను ఏర్పాటు చేసుకున్నారు. సదర్ ఉమూమిగా, ఖజా కార్యాలయంలో కూడ చాలా కాలం సేవలందించారు. పేదల పెన్నిది, ప్రతి ఒక్కరి అవసరాలను గుర్తించేవారు. మరల ఇలా తెలిపారు. వారి చివరి రోజులలో కూడ ఒక వసియ్యత్ చేశారు. అది కూడ పేదలకు సహకరించాలని. అల్లాహ్ తాలా వారిని కరుణించుగాకా!, వారిపట్ల దయామయుడిగా వ్యవహరించుగాకా!. వారి పిల్లలకు వారి సత్కార్యములను అలవర్చుకునే భాగ్యమును కల్గించుగాకా!.

మరొప్రస్తావన గౌ॥ జుబైదాహ్ భేగం గారిది. వీరు కరీం అహ్మద్ నయీమ్ గారి శ్రీమతి. వీరు కూడ గత మాసంలో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. వీరు హజ్రత్ డాక్టర్ అస్మతుల్లాహ్ ఖాన్ రజి గారి చిన్న చెల్లెలు. మృతురాలు ఖిలాఫత్ పట్ల ప్రేమాభిమానాలు కల్గియుండే వారు. పుణ్యాత్మురాలు, స్వచ్ఛవంతురాలు. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశారు. వీరి జ్ఞాపకార్థం ముగ్గురు కుమారులు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వీరి ఒక కుమారుడు మున్అమ్ నయీమ్ గారు అమెరికాలోని హుమానిటి ఫస్ట్‌కు చైర్మన్‌గా ఉన్నారు. అదే విధముగా మృతురాలు డాక్టర్ అబ్దుల్ మన్నాన్ సద్దీఖి గారి అత్తగారు. వీరి కుమార్తే అమతుషాఫి మన్నాన్ గారు ఇలా వ్రాసారు: ప్రతి ఒక్కరిని ప్రేమించడం వారి ప్రత్యేకత. వారి కోసం దుఆలు కూడ చేసేవారు. ఎన్నో మంచి మంచి సలహాలు ఇచ్చేవారు. పేదవారికి సహాయం అందించేవారు. సమీప మరియు దూరపు బంధువులను కూడ చాలా గౌరవముగా, మర్యాదగా చూసేవారు. యుక్త వయస్సు నుండే తహజ్జుద్ సల్పేవారు. అల్లాహ్ తాలాపై నమ్మకాన్ని పెంచుకొని జీవితాన్ని గడిపేవారు. జుమా రోజు ప్రత్యేకమైన ప్రార్థనలతో గడపడాన్ని మేము మా బాల్యం నుండి చూశాము. తమ చందాలను సమయం ప్రకారం చెల్లించేవారు. అల్లాహ్ తాలా మృతురాలిని మన్నించుగాకా! కరుణించుగాకా!, వారి సంతానాన్ని కూడ పుణ్యాత్ములుగా తీర్చిదిద్దుగాకా!.

ప్రస్తావించబడు వారు హఫీజ్ అహ్మద్ ఘుమన్ గారు. వీరు కూడ కొన్ని రోజుల క్రితం మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజిఊన్. ఖుర్‌ఆన్ కరీం అనువాదంను, విశ్లేషణను చదివి అలవాటు వీరికి గలదు. ప్రత్యేకమైన ఆసక్తి ఉండేది. అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం పుస్తకాలను ఎక్కువగా పఠించేవారు. రబ్వాలో ధార్మిక సేవ చేయు భాగ్యము వీరికి లభించినది. సమయ పాలన వీరికి చాలా ఉండేది. ఆతిథ్యం, పిల్లలను ప్రేమించడం, ఎంతో సాధారణ జీవితాన్ని జీవించడం, శ్రమించే లక్షణం వీరి ప్రత్యేకతలు. ఎల్లప్పుడు దైవ స్మరణలో నిమగ్నమయ్యేవారు. ఇతరుల పట్ల సానుభూతిని చూపేవారు. స్వయముగా సమస్యలను ఎదుర్కొంటూ ఇతరులకు మేలు చేయుటకు ప్రయత్నించేవారు. మృతుడు అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వసియ్యత్ చేశారు. వీరి జ్ఞాపకార్థం వీరి భార్యతో పాటు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తేలు గలరు. వారి కుమారుడు, వారి అల్లుడు ఖాషిఫ్ హమీద్ బాజ్వా గారు ఇక్కడి ప్రైవేట్ సేక్యూరుటి కార్యాలయంలో మురబ్బిలుగా పని చేస్తున్నారు. వారి కుమార్తే అమతుల్ ఖుద్దూస్ గారు ఇలా వ్రాసారు: వినయ, విధేయతలు వారిలో చాలా అధికముగా ఉండేవి. సాధారణ దుస్తువులు, సాధారణ ఇల్లు, సాధారణ భోజనం, వృధా ఖర్చులకు ఎల్లప్పుడు దూరంగా ఉండడం వారి ప్రత్యేకతలు. వారికి ఎల్లప్పుడు పేదలకు సహాయం చేయాలనే ఆలోచనలే అధికముగా ఉండేవి. సౌకర్యాలు ఉన్నకూడ తమపై ఖర్చు చేసుకునేవారు కాదు. పేదవారిపైనే ఎక్కువగా ఖర్చు చేసేవారు. అల్లాహ్ తాలా వారిని మన్నించుగాకా!, వారి కనికరించుగాకా!, వారి సంతానాన్ని కూడ వారి అడుగుజాడలో నడిపించు గాకా!. ఆమీన్.

.......... ఖుత్బా సానియా..........

| హదీస్ వాఖ్యములు | "ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను" (అబూ దావూద్, కితాబుల్ మనాసిక్) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

**నూరుల్ ఇస్లాం శాఖ:**

అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.

**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**

సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817

Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక

Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA

POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 25 NOV 2021 Issue No. 47.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

హజ్రత్ ముస్లిహ్ (రజి) ఈ హదీసు గురించి ఇట్లనిరి. "రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం పట్ల అవమానకర, మూర్ఖత్వ మాటలను వినియోగించే అలవాటు యూదులకుండేదని దీనితో తెలియును. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం అవమానము, అగౌరవమే వారి ఉద్దేశముండెను."

*(తఫ్సీరె కబీర్ సంపుటి 2 పుట 90)*

ఇస్లాం వ్యతిరేకులు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను వారి పవిత్ర కాలములో అవమానించేవారని ఈ హదీసు ద్వారా తెలియును. కాని వారు ప్రతి సందర్భమున గొప్ప ప్రవర్తన చూపిరి. మదీనాలో వారు అధికారులై యుండిరి. వారు కోరినచో ఇలా అవమానపరచేవారిని హత్య చేయించేవారు. లేదా మరో శిక్ష విధించేవారు. కాని వారలా చేయలేదు. అల్లాహ్ తఆలా దూషించేవారిని ఇష్టపడదని హజ్రత్ ఉమ్ముల్ మూమినీన్ (రజి) ద్వారా ప్రపంచము యున్నంత వరకు ముస్లిములకు బోధించెను. కనుక ఒక ముస్లిం దూషించకూడదు. దూషణ అల్లాహ్ తఆలాకు ఇష్టము లేదు.

మదీనాలో ప్రవక్త పట్ల అందరికంటే పెద్ద అవమానితుడు అబ్దుల్లాహ్ బిన్ అబీ సులూల్ దాంబికుల నాయకుడు యుండును. ఇతడు మదీనాలోని ఖజ్రజ్ తెగకు చెందిన వ్యక్తి. ఇతడు బాహ్యముగా ముస్లిం అయినను అంతర్గతంగా ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు బద్ధ శత్రువుగా యుండెను. ముస్లిములను పరస్పరము జగడమాడించుట, వారికి నష్టము కలిగించుటలో ఎలాంటి అవకాశమును వృధా చేయకపోయేది. రహస్యముగా కుట్రలు పన్నుట ఇతని అలవాటు. ముస్తలఖ్ యుద్ధము సమయమున సయ్యద్నా ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గురించి ఇతనే ఇట్లు ప్రకటించెను. అనగా మదీనా తిరిగి చేరుకున్న తరువాత అత్యంత గౌరవనీయ వ్యక్తి అత్యంత హీనమైన వ్యక్తిని తీసివేయును. గౌరవనీయ వ్యక్తి అని తన గురించి అనెను. (అల్ఇయాజ్ బిల్లాహ్) హీనమైన వ్యక్తి అనగా రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం.

ఇతని వ్యతిరేక చర్యలతో ఇస్లాం చరిత్ర నిండియున్నది. వీటిని పరిమిత సమయంలో ప్రస్తావించలేము. ఉదాహరణగా కొన్నిటిని ప్రస్తావించుచున్నాను. షవ్వాల్ హిజ్రి 3 (మార్చి క్రీ॥శ॥ 624) లో మక్కా అవిశ్వాసులు బదర్ పరాజయ ప్రతీకారము తీసుకొనుటకు అబూసుఫ్యాన్ నేతృత్వములో మూడు వేల సైనికుల సైన్యమును తీసుకొని మదీనాపై దాడి చేయుటకు ముందుకు వచ్చుచుండెను. ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నాయకత్వములో ఒక వెయ్యి మందితో కూడిన ముస్లిం సైన్యము మదీనాపై జరుగుచున్న దాడిని నిలువరించుటకు ఉహద్ మైదానము వైపు బయలు దేరిరి. ఇటువంటి ప్రమాదకర, సున్నితమైన సమయంలో అబ్దుల్లాహ్ బిన్ అబీ సులూల్ ద్రోహము చేసి, తన మూడు వందల మిత్రులతో తిరిగి మదీనా వెళ్లిపోయెను.

ప్రపంచములోని ప్రతి దేశము, జాతిలో ద్రోహమునకు మరణ శిక్ష గలదు. కాని ఈ ద్రోహి, ప్రవక్త అవమానితునికి రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం ప్రాపంచిక అధికారి వలె మరణ శిక్ష విధించలేదు. అతన్ని అతని స్థితిపై వదిలివేసెను. మీరు విన్నట్లు "ముస్తలఖ్ యుద్ధ సమయమున మదీనా చేరుకున్న తరువాత అత్యంత గౌరవనీయ వ్యక్తి అత్యంత హీనున్ని లేదా సంఘమును మదీనా నుండి తీసివేయునని అబ్దుల్లాహ్ బిన్ అబీ సులూల్ ప్రకటించెను."

అబ్దుల్లాహ్ బిన్ అబీ సులూల్ కుమారుని పేరు హబ్బాబ్. కాని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని పేరు మార్చి అబ్దుల్లాహ్ పెట్టిరి. అతడు విధేయుడైన అనుచరుడు. ఈ విషయము అతనికి తెలిసినప్పుడు భయపడుచు ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సేవలో హాజరై ఇట్లనెను. ఓ దైవ ప్రవక్త! నా తండ్రి అవమానితుల వలన అతన్ని హతమార్చుటకు మీరు ఆదేశించిరని నేను విన్నాను. మీ నిర్ణయము ఇదే అయినచో ఇప్పుడే నన్ను ఆజ్ఞాపించండి! నేను నా తండ్రి తల నరికి మీ పాదల వద్ద వేయుదును. కాని మీరు మరొకరికి ఈ ఆదేశము ఇవ్వకండి! తద్వారా మూర్ఖత్వ విషయము మరల నా శరీరములో ఉప్పొంగి నా తండ్రి హంతకునికి ఏదేని నష్టము కలిగింతును. దైవ ప్రీతిని కోరుకున్నను నేను నరకములో పడిపోవుదును.

ఈ సందర్భమున దాంబికుల నాయకుడు, ప్రవక్త అవమానితుని కుమారునికి సయ్యద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం ఇచ్చిన సమాధానము స్వర్ణక్షరాలతో వ్రాయదగినది. వారు అతన్ని తృప్తిపరచి, ఇట్లనిరి. అతన్ని హతమార్చే ఉద్దేశము మాకు లేనే లేదు. మేము మృదువు, ఉపకారముగా నీ తండ్రితో వ్యవహరింతుము. కాని అల్లాహ్ తఆలా స్వయముగా అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ అమర్యాదకు శిక్ష అతని కుమారుని ద్వారా ఇచ్చెను. అదెట్లనగా ఇస్లామీయ సైన్యము మదీనా వైపు తిరిగి వచ్చుచుండగా అబ్దుల్లాహ్ తన తండ్రిని దారిలో అడ్డుకొని ఇట్లనెను. దైవ సాక్ష్యముగా! రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం అత్యంత గొప్పవారు నీవు అత్యంత హీనుడనని అంగీకరించనంత వరకు నేను నిన్ను మదీనాలో ప్రవేశించనివ్వను. తుదకు అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ సయ్యద్నా హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి అలైహి వసల్లం అత్యంత గౌరవనీయులు నేను అత్యంత హీనున్ని అని అంగీకరించెను. ప్రవక్త అవమానితునికి అల్లాహ్ తఆలా స్వయముగా అతని కుమారుని ద్వారా శిక్ష ఇప్పించెనని ఈ సంఘటనతో స్పష్టమైనది.

అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ అంతిమ వ్యాధిలో యున్నప్పుడు రసూలె కరీం సల్లల్లాహు అలైహి అలైహి వసల్లం అతన్ని పరామర్శించుటకు పోయిరి. మీరు ధరించిన మీ చొక్కా నాకు అందించడి! ఇందులోనే నన్ను సమాధి చేయండి! నా అంత్యక్రియ ప్రార్థన చదివించండి! నా కొరకు క్షమాపణ ప్రార్థన చేయండి! అని ఆంహజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ వేడుకొనెను. జీ ఖాద హిజ్రి 9వ సం॥లో (క్రీ॥శ॥ 631)లో అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ మృతి చెందెను. రసూలె కరీం సల్లం అతని అంత్యక్రియ ప్రార్థన చదివించుటకు వెళ్లినప్పుడు హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు నిలువరించి అతని అమర్యాదలన్నిటిని గుర్తు చేసి దాంబికుల నాయకుడైన వ్యక్తి అంత్యక్రియ ప్రార్థన చదివింతురా! ఇటువంటి వ్యక్తుల కొరకు క్షమాపణ ప్రార్థన చేయకూడదని అల్లాహ్ తఆలా నివారించలేదా అని అనలేదా? అనిరి. రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లం చిరునవ్వుతో ఇట్లనిరి. అల్లాహ్ తఆల నాకు అధికారమిచ్చినాడు. నీవు 70 సార్ల కంటే ఎక్కువ క్షమాపణ కోరినను నేనెన్నడు క్షమించను. రసూలె కరీం సల్లల్లాహు ఇంకను ఇట్లనిరి. 70 సార్ల కంటే ఎక్కువ క్షమాపణ కోరినచో అతను క్షమించబడునని నాకు తెలిసినచో నేను అలా చేసేవాడిని. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు దయాసాగరుని కరుణామయ స్ఫూర్తిని తట్టుకోలేక వెనక్కి జరిగిరి. జనాజా తరువాత అతన్ని సమాధిలో దించిరి. అతన్ని తిరిగి పైకి తేవాలని వారు ఆదేశించిరి. తీసిన తరువాత అతని తలను తన ఒడిలో పెట్టుకొని తన ఉమ్మును అతని నోట్లో వేసిన తరువాత అతన్ని సమాధిలో దించాలని ఆదేశించిరి. సమాధి చేసిన తరువాత తిరిగి రాగా అల్లాహ్ తఆలా దాంబికుల జనాజ చదవకూడదని ఆదేశించెను. అల్లాహ్ తఆలా కోరినచో అబ్దుల్లాహ్ బిన్ అబి సులూల్ జనాజా చదివించక ముందే పైన సూచించిన సూక్తిని రసూలె కరీం సల్లల్లాహు అలైహి వసల్లంపై అవతరింపజేసి, జనాజా ప్రార్థన చదవకుండా నివారించేవాడు. కాని అలా చేయలేదు.

**126 వ ఖాదియాన్ వార్షిక బహిరంగ సభ దివి: 24, 25, 26, డిసెంబర్ 2021 ( శుక్ర, శని, ఆది వారాలు) తేదీలలో నిర్వహించబడును.**

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz